తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త





epaper.vaartha.com WWW.VAARTHA.COM

కడప : fb.com/vaartha

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 350 పేజీలు: 10+4 వెల: 6.50



తెలుగుదేశం పార్టీ




లోకేష్ నేతృత్వంలో టీడీపీ వ్యవస్థాపకుడు
ఎన్టీఆర్ గారికి కోటి సభ్యత్వాలతో ఘననివాళి

తెలుగునేలపై ఆత్మగౌరవ నినాదం మారుమోగించిన తెలుగు పౌరుషం స్వర్గీయ ఎన్టీఆర్ గారు. అటువంటి ఎన్టీఆర్ గారు స్థాపించిన పార్టీ తెలుగుదేశం. చరిత్ర సృష్టించడం, రికార్డులు తిరగరాయడం స్వర్గీయ ఎన్టీఆర్ గారితోనే అలవాటు చేసుకున్న తెలుగుదేశం... నేడు మరో రికార్డును సృష్టించింది. 1 కోటి పైచిలుకు సభ్యత్వాల నమోదుతో సరికొత్త చరిత్రను ఆవిష్కరించింది. యువసారధి నారా లోకేష్ నేతృత్వంలో టీడీపీ కార్యకర్తలు, నేతలు కలిసి ఎన్టీఆర్ గారికి అందించిన ఘననివాళి ఇది.

సభ్యత్వ నమోదులో టీడీపీ సాధించిన రికార్డులు

| | | |
|---|---|---|
| మొత్తం సభ్యత్వాలు 1,00,00,000+ (10.05 మిలియన్లు) | 11 నియోజకవర్గాల్లో లక్ష మార్క్‌ను దాటి సభ్యత్వాలు నమోదయ్యాయి | 105 నియోజకవర్గాల్లో 50 వేల మార్క్‌ను దాటి సభ్యత్వాలు నమోదయ్యాయి |

కార్యకర్తల ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచిన నారా లోకేష్




B.C. Janardhan Reddy
Minister of Roads & Buildings
of Andhra Pradesh

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు... సినీ, రాజకీయ రంగాలలో అద్వితీయ చరిత్రను సొంతం చేసుకున్న చరితార్థుడు, సంక్షేమ యుగానికి ఆద్యుడు... తెలుగుజాతికి ఆరాధ్యుడు కీ.శే. నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా... ఆ మహనీయుని స్మృతికి నివాళులు.

# నేడు రాష్ట్రానికి అమిత్‌షా

>> సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి రాత్రి 8.30కి విజయవాడ విమానాశ్రయంలో దిగుతారు. రోడ్డు మార్గంలో ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి 9 గంటలకు చేరుకుంటారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కూటమి ముఖ్య నేతలతో కలిసి భోజనం చేస్తారు. కూటమి ప్రభుత్వ పాలన, రాష్ట్రానికి కేంద్రం నుంచి అందాల్సిన సహకారం , ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చిస్తారు. రాత్రి 10.30కు విజయవాడలోని నోవాటెల్ హోటల్‌కు చేరుకొని అక్కడే రాత్రి బస చేస్తారు. ఆదివారం 19వ తేదీ ఉదయం బీజేపీ రాష్ట్ర నేతలతో కాసేపు సమావేశమవుతారు. 11.30కు కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్‌కు చేరుకుంటారు. అక్కడ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(ఎన్ఐడీఎం) సౌత్ క్యాంపస్‌ను ప్రారంభిస్తారు. అక్కడ జరిగే సమావేశంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర హోంమంత్రి అనితతో పాటుగా ఉన్నతాధికారులతో కలిసి పాల్గొంటారు. విభజన చట్టం ప్రకారం ఎన్ఐడీఎం ప్రాంగణానికి విజయవాడ సమీపంలో 2018మే 22న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. నిర్మాణం పూర్తి చేసుకుంది. ఇక, అమిత్ షా పర్యటన వేళ రాజకీయంగానూ కీలక చర్చ జరిగే అవకాశం ఉంది.



క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డికి రూ.25లక్షల చెక్కును అందిస్తున్న సీఎం చంద్రబాబు

## నితీష్ కుమార్ రెడ్డిని అభినందించిన సీఎం చంద్రబాబు
### రూ.25లక్షల ప్రోత్సాహక బహుమతి అందజేసిన సీఎం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఆస్ట్రేలియా టూర్ లో సెంచరీ చేసిన నితీష్ కుమార్ రెడ్డిని సీఎం అభినందించారు. సీఎంను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ బాడీతో కలిసి కలిసామని నితీష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆస్ట్రేలియాలో 100 చేసినా మ్యాచ్ కోల్పోవడం బాధ అనిపించిందని వెల్లడించారు. క్రికెట్ అనేది ఒక టీం గేమ్ అందరూ రాణిస్తేనే విజయం సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. లాస్ట్ రెండు ఇన్నింగ్స్ లో కాస్త తడబడ్డా అంతకు ముందు ఇన్నింగ్స్‌లో లైన్ చివరలో వచ్చినా దేశం కోసం రన్స్ సాధించానన్నారు. నితీష్ కుమార్ ను కలిసిన విషయాన్ని చంద్రబాబు "ఎక్స్"లో పోస్ట్ చేశారు. ప్రపంచ వేదికపై భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన నితీష్ తెలుగు జాతికి మెరుస్తున్న స్టార్ అని అన్నారు, తన ప్రయాణంలో అతనికి మద్దతు ఇచ్చిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. నితీష్ మరెన్నో సెంచరీలు సాధించి రానున్న రోజుల్లో విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున సభ్యులు అందరం నితీష్ తో సీఎంను కలిసామని ఎంపీ చిన్ని వెల్లడించారు. నితీష్ ప్రతిభకు తాము ప్రకటించిన 25 లక్షల చెక్ సీఎం ద్వారా అందించామన్నారు.

# తమాషాలు చేస్తే ఇబ్బందులే..

>> అని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు... ఇన్చార్జ్ మంత్రులు, ఎంపీలు, జిల్లాల వారీ పనితీరు ఆధారంగా ర్యాంకులు ప్రకటించారు. చంద్రబాబు ప్రకటించిన ర్యాంకుల్లో కృష్ణా, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. చివరి మూడు స్థానాల్లో కడప, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి జిల్లాలు నిలిచాయి. సోషల్ మీడియా వినియోగంలో మంత్రి ఫరూక్ చివరి స్థానంలో నిలిచారు. ఈ విషయంలో చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర నిధుల సాధనకు ఎంపీలు, రాష్ట్ర మంత్రుల మధ్య సమన్వయం పెరగాలని అన్నారు. గత ఎన్నికల్లో 53 శాతం అనుకూల ఓటింగ్ నమోదైందని, దాన్ని 60 శాతానికి తీసుకెళ్లడంపై అందరూ కృషి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



పులికాట్‌లో పక్షుల విన్యాసాలు

# పులికాట్ తీరంలో నేటి నుంచి పక్షుల పండుగ

ప్రారంభించనున్న మంత్రి దుర్గేష్

**సూళ్లూరుపేట, జనవరి 17 ప్రభాతవార్త:** పులికాట్, నేలపట్టు పక్షుల విశిష్టతను చాటుతూ గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ తిరిగి 18, 19, 20 తేదీల్లో మూడురోజుల పాటు పులికాట్ తీరంలో సందడి చేయనుంది. శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఫ్లెమింగో ఫెస్టివల్‌ను లాంఛనంగా స్థానిక జూనియర్ కాలేజ్ మైదానంలో ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేలపట్టులో పక్షుల వీక్షణ, ఫిలిం షో, స్నేక్ షో, అటవీశాఖలో పక్షుల వీక్షణతో పాటు వన్యప్రాణి విభాగం వారి ఎగ్జిబిషన్ స్టాల్, మ్యాజిక్ షో, ఇతర అంశాలు ఉంటాయి. అనంతరం బివిపాలెం పడవల రేవులో పడవ విహారం సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నేతృత్వంలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మూడురోజులు పాటు స్థానిక జూనియర్ కాలేజ్ మైదానంలో వేదికపై సినీనటులు, స్థానిక కళాకారులచే నృత్య ప్రదర్శనలు, మ్యాజిక్ షోలు, కూచిపూడి నృత్యాలు, ఫ్లెమింగో [illegible] సందర్శకులను అలరించేందుకు సిద్ధం చేశారు. అలాగే సూళ్లూరుపేట పట్టణాన్ని శుక్రవారం నుంచి శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నారు. పండుగకు తీసుకొచ్చేందుకు అధికార యంత్రాంగం నిరంతరం శ్రమిస్తున్నారు. శనివారంజూనియర్ కాలేజ్ మైదానంలో కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలతో పాటు విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వ పోటీలు కూడా నిర్వహించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు సూళ్లూరుపేట ప్రాంత వాసులకు సంక్రాంతి పండుగ తర్వాత ఈ పక్షుల పండుగ మరింత ఆనందం చేకూర్చే విధంగా అధికార యంత్రాంగం కృషి చేస్తోంది.

# కేసులు పెండింగ్ పెట్టకండి

>> లపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సంబందిత శాఖల ముఖ్య కార్యదర్శులను ఆదేశించారు. కొన్ని కేసులు 20 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న విషయం పవన్ కల్యాణ్ అధికారు దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ విధంగా కేసులు అపరిష్కృతంగా ఉండటం మూలంగా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ విరమణ తర్వాత కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేరని పవన్ అభిప్రాయపడ్డారు. సిబ్బంది తమ ఉద్యోగ కాల పరిమితిలో పదోన్నతుల్లోనూ వెనుకబడిన వారున్నారని గ్రహించామన్నారు. విజిలెన్స్ పెండింగ్ కేసులపై నివేదికను మూడు వారాల్లో ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. అభియోగాలు వచ్చిన వారిపై విచారణ ప్రారంభించినపుడు దానికి తగిన పత్రాలు అందుబాటులో ఉండటం లేదనీ, ఇది విచారణ జాప్యానికి కారణం అవుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ తన శాఖల పరిధిలో విజిలెన్స్ రిపోర్టుల ఆధారంగా తీసుకునే చర్యల్లో వేగం పెంచేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను సూచించారు. ఏదైనా విషయంలో అధికారులు, సిబ్బందిపై ఆరోపణలు వస్తే ప్రాథమిక విచారణ పకడ్బందీగా జరపాలన్నారు. ప్రాథమిక విచారణలోనూ బలమైన సాక్ష్యాలు సేకరించాలని, విచారణాధికారికి, ఆరోపణలు వచ్చిన ఉద్యోగికి మధ్య సన్నిహిత సంబంధాలు లేకుండా తొలి దశలోనే నిరోధించాలని స్పష్టం చేశారు. శాఖల్లోని అన్ని విజిలెన్స్, నాన్ విజిలెన్స్ కేసులను సరైన, సక్రమమైన రీతిలో తిరిగి విచారించి వేగంగా వాటిని పరిష్కరించేందుకు శాఖాధిపతులు దృష్టి సారించాలన్నారు.

# ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర..స్వచ్ఛ దివస్
## నెలకో థీమ్‌తో కార్యక్రమాలు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 18వ తేదీన కడప జిల్లా మైదుకూరులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఈ నెల నుంచి 12 నెలల పాటు నెలకో థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్‌తోను, ఫిబ్రవరిలో సోర్సు - రిసోర్సు, మార్చిలో అవైడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ - ప్రమోట్ రీయూజబుల్స్ వంటి థీమ్‌లను అమలు చేయాలన్నారు. కార్యక్రమ నిర్వహణలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు కీలక భూమిక పోషించాలని చెప్పారు. కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవతంగా నిర్వహించేందుకు కలెక్టర్లు తగిన శ్రద్ధ చూపాలన్నారు. నెల కొకటి చొప్పున 12మాసాలకు 12 థీమ్‌లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమాన్ని క్యాంపెయిన్ మోడ్‌లో నిర్వహించాలని సూచించారు.

# ముక్కోణపు పోటీ ఉన్నా 'మహిళల'పైనే ఫోకస్
## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి,హస్తం,ఆప్ సిత్రవిచిత్రాలు

**న్యూఢిల్లీ, జనవరి 17:** అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నకొద్దీప్రధాన రాజకీయ పార్టీలు మహిళా ఓటర్లపై ఫోకస్‌ను పెంచాయి. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఎన్నికల్లో మహిళా ఓట్లే గెలుపునకు కీలకం కావడంతో ఇపుడు బిజెపి కూడా మహిళా ఓటు బ్యాంకుపై ఫోకస్‌పెంచింది. వీటికితోడు 2015లో 67 స్థానాలు సాధించిన ఆప్ కూడా ఇపుడు మహిళా ఓట్లపైనే గురిపెట్టి మొదటినుంచి ఎక్కువ ప్రచారంచేసింది. ఆటోకార్మికులు, మహిళా ఓట్లతో హ్యాట్రిక్ సాధించవచ్చన్న ధీమాతో ఉంది. 2020లో 62 స్థానాలు గెలి చిన ఆప్ ఈసారి కూడా 70 స్థానాల్లో మూడొంతులు స్థానాలు మావేనని చెపుతోంది. ఇదిలా ఉంటే బిజెపి కూడా ఇపుడు మహిళలకు వరాలు కురిపిస్తోంది.

# పేదలకు భూపంపిణీ చర్యలు

>> కొన్ని రంగాలను లక్ష్యంగా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.బడ్జెట్ సమా వేశాలకు ముందు కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయం.ఇళ్ల స్థలాలకు పట్టణాల్లో స్థలం లేకపోతే ఇల్లు ఇవ్వాలని నిర్ణయం. ఇన్‌చార్జి మంత్రులు జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసి స్థలాలు సేకరణపై నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశాలు.అమరావతి, పోలవరం, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇవ్వడంపై కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కేబినెట్.విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇచ్చినా భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్ కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని భావించిన కేబినెట్. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్ ఉందని, అందుకు అనుగుణంగా ప్లాంట్‌ను నడపాలని భావించిన కేబి నట్రీ హోల్డ్‌లో ఉన్న 15 లక్షల 35 వేల ఎకరాల్లో 25 వేల ఎకరాలు రిజిస్ట్రేషన్ అయిందని మంత్రి మనోహర్ చెప్పారు. రాష్ట్రానికి కేంద్రం ఎంతో సహాయం చేస్తుందని అందువలన.. మనం కూడా కేంద్రానికి అదేవిధంగా సహాయం చేయాల్సిన అవసరం ఉందని సీఎం చెప్పారు. శనివారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నారని, ఆయనతో డిన్నర్ మీట్‌లో మూడు పార్టీల నేతలు కలుస్తారని సీఎం చెప్పారు. కొపర్తి, ఓర్వకల్లుతో పాటు రాయలసీమలోని పలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ల అభివృద్ధి కోసం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల్ని మినహాయిస్తూ కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. పేదలందరికీ ఇళ్ల కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చేందుకు వీలుగా మార్గదర్శకాలు జారీ చేసందుకు కేబినెట్ అనుమతించింది. గతంలో ఏ పథకంలోనూ లబ్దిదారులు రుణాలు పొంది ఉండకూడదని, ఆధార్ కార్డు తప్పనిసరి ఉండాలని వీటికి పరిమితులు పెట్టబోతున్నారు. గతంలో ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన లేఅవుట్ లు నివాస యోగ్యంగా లేనందున వాటిని రద్దు చేసి తిరిగి కొత్తగా కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది. కొన్ని లేఅవుట్ లలో కొన్ని ఇళ్ల మాత్రమే కట్టి మిగతా ప్రాంతం ఖాళీగా ఉండటం వంటి కారణాల వల్ల ఇళ్ల కట్టుకోని వారి స్థలాల్ని రద్దు చేసి తిరిగి వేరే చోట ఇల్లు కట్టుకునేందుకు వారికి స్థలం కేటాయించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహం ఉన్న సౌర విద్యుత్ యూనిట్లను పెట్టుకునేలా ప్రోత్సహించాలని మరో నిర్ణయం తీసుకున్నారు. ఆక్రమణలకు గురైన అభ్యంతరం లేని స్థలాల్లో పేదలకు నివాస స్థలాల్ని క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు అందులో పనిచేసే ఉద్యోగులను కూడా పలు కేటగిరీలుగా విభజించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. త్వరలో దీన్ని రాష్ట్ర, జిల్లా స్దాయి కమిటీల ద్వారా అమల్లోకి తెస్తారు. గతంలో అనాలోచితంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు ప్రభావవంతంగా పనిచేయడం లేదనే ఆలోచన ఉన్నందున వాటిని మూడు కేటగిరీలుగా విభజించాలని కేబినెట్ నిర్ణయించింది. జనాభా ఆధారంగా సచివాలయాల్ని విభజిస్తారు. ప్రస్తుతం ఉన్న వార్డు, గ్రామ సచివాలయాల వ్యవస్థ అలాగే కొనసాగుతుంది. అయితే జనాభా ఆధారంగా వాటి విభజన, ఉద్యోగుల కేటాయింపు ఉంటుంది. 3500 కంటే ఎక్కువ జనాభా ఉంటే 8 మంది సిబ్బందితో ఓ కేటగిరీ సచివాలయంగా ఏర్పాటు చేస్తారు. 2500- 3500 జనాభా ఉంటే ఏడుగురు సిబ్బందితో మరో కేటగిరీ సచివాలయంగా ఏర్పాటు చేస్తారు. 2500 కంటే జనాభా తక్కువగా ఉంటే ఆరుగురు సిబ్బందితో మరో కేటగిరీ సచివాలయం ఏర్పాటవుతుంది. అందులో పనిచేసే ఉద్యోగుల్ని సైతం మూడు వర్గాలుగా విభజిస్తారు. టెక్నికల్, మల్టీపర్పస్, యాస్పిరేషనల్ సెక్రటరీలుగా వీరిని విభజించాలని నిర్ణయించారు.సచివాలయాల హేతుబద్ధీకరణను పర్యవేక్షించేందుకు రాష్ట్రస్దాయి, జిల్లా స్థాయి కమిటీలను నియమించబోతున్నారు. రాష్ట్ర స్దాయి కమిటీలో రెవెన్యూ మంత్రి ఛైర్మన్ గా, మున్సిపల్, హౌసింగ్ మంత్రులు, ఉన్నతాధికారులు ఉంటారు. జిల్లా కమిటీలో ఇన్ ఛార్జ్ మంత్రి ఛైర్మన్ గా, కలెక్టర్, ఎమ్మెల్యే, ఇతర అధికారులతో ఏర్పాటు చేస్తారు. నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయించింది. వైఎస్సార్సీపీ హయాంలో దాదాపు 7 లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనిపై అధ్యయనం చేసి ఆయా భూములను ఏం చేయాలన్న దానిపై మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఎన్నికల హామీ మేరకు పేదలకు స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా అమలుకు సిద్ధం కావాలని నిర్దేశించారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ వెంటనే ప్రారంభమవుతుందన్న సీఎం అమరావతి పనులు కూడా వెంటనే మొదలవుతాయని తెలిపారు. మంత్రివర్గ సమావేశం తర్వాత పలు రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్ ఫ్రా కార్పొరేషన్ కు కేటాయించిన 2595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనపై కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు. అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రతిపాదన పైనా కేబినెట్ లో చర్చించారు. అమరావతి పనులు కూడా వెంటనే మొదలవుతాయని తెలిపారు. మంత్రివర్గ సమావేశం తర్వాత పలు రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్ కు కేటాయించిన 2595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనపై కేబినెట్ లో నిర్ణయంమత్స్యకార భరోసా అమలుకు సిద్ధం కావాలని నిర్దేశించారు. పోలవరం డయాఫ్రమ్ వాల్ వెంటనే ప్రారంభమవుతుందన్న సీఎం అమరావతి పనులు కూడా వెంటనే మొదలవుతాయని తెలిపారు. మంత్రివర్గ సమావేశం తర్వాత పలు రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్ కు కేటాయించిన 2595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనపై కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు.పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలు కీలక నిర్ణయాలు సూచనలు చేసారు.సచివాలయ వ్యవస్ధలో సంస్కరణంశాలపై సీఎం చంద్రబాబు ఆలోచనలకు ఆయన సంఘీభావం తెలిపారు.

# 31 నుంచి పార్లమెంటు

**న్యూఢిల్లీ, జనవరి 17:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని మొదటి విడతగా ఫిబ్రవరి 13వ తేదీవరకూ జరుగుతాయని నిర్ణయించారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదోసారి బడ్జెట్ పత్రాలను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరి ఒకటవ తేదీనే బడ్జెట్ పార్లమెంటుకు వస్తుంది. అంతకుముందురోజు భారత ఆర్థికసర్వేను ప్రవేశపెడతారు. బడ్జెట్‌సమావేశాలు ప్రారంభం కాగానే పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఈ సమా వేశం జనవరి 31వ తేదీ ఉంటుంది. వెనువెంటనే అదేరోజు ఆర్థికసర్వేను ప్రవేశపెడతారు.ఆతర్వాత రెండో విడత సమావేశాలు మార్చి 10వ తేదీనుంచి ఏప్రిల్ 4వ తేదీవరకూ నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయిం చింది. మొదటి విడత మాత్రం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైనే చర్చలు జరుగుతాయి. అనంతరం రెండో విడత సమావేశాల్లో బడ్జెట్‌పై సమగ్ర చర్చలు నిర్వహిస్తారు. తర్వాత బడ్జెట్ ఆమోదం పొందిన తర్వాత సమావేశాలు నిరవధిక వాయిదా పడతాయి.

## వారం - వర్జ్యం

తేది : 18-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పంచమి పూర్తి
పుబ్బ మ.2.50
వర్జ్యం : రా.10.50-12.37
దు.ఉ.6.49-8.22
శుభసమయం: ఉ.7.00-7.40
సా.3.20-4.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** గతస్మృతులను గుర్తుకు తెప్పించే సంఘటనలు జరుగుతాయి. రహస్య సమాచారము తెలుస్తుంది.

**వృషభం :** పథకము ప్రకారము పనులను ప్రారంభిస్తారు. జీవిత భాగస్వామి సలహాలను ఆచరణలో పెడతారు.

**మిథునం:** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు.

**సింహం:** సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. భూవివాదాలు తీరుతాయి.

**కన్య :** రాజకీయ రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**తుల :** వృత్తిపరంగా కొత్త విశేషాలు తెలుసుకుంటారు. కళలు, వైద్య రంగాలలోని వారికి అనుకూలం.

**వృశ్చికం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. మీ శత్రువర్గం పై మీరు విజయం సాధిస్తారు.

**మకరం:** విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి గాను ఉవ్విళ్ళూరుతారు. వస్తు, వస్త్ర లాభాలు.

**కుంభం:** రావలసిన బకాయిలు కొంతవరకు చేతికంది వస్తాయి. వాహన సౌఖ్యం.

**మీనం :** పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకొని సహాయం పొందుతారు. వైద్యుని మార్పుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## పసుపు బోర్డుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి: ఎంపీ ధర్మపురి అరవింద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** ఇటీవల నిజామాబాద్ జిల్లాకు కేటాయించిన జాతీయ పసుపు బోర్డుకు ఫిబ్రవరి 1న జరిగే కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఢిల్లీలో ఎంపీ ధర్మపురి అరవింద్ శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయంలో మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# విశాఖ ఉక్కును మళ్లీ కాపాడుకోగలిగాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ జనవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వహణకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకున్నది ఎన్డీయే ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కనీసం ఈ ఫ్యాక్టరీపై ఆలోచన చేయలేదు.ఉద్యోగుల, స్థానిక అభ్యర్ధనలు పెడచెవిన పెట్టారు.స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సంబంధించి అసత్యాలు చెప్పారు.ప్రజలను నమ్మించాలని చేసారు.ప్లాంట్ భూములు దోచుకోవాలని,అమ్ముకోవాలని చూసారు.తాము ఎన్నికల్లో స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతామని హామీ ఇచ్చామన్నారు.ఆ దిశలో ఎంతో పట్టుదలతో పనిచేశామన్నారు.. చిత్తశుద్ధితో ముందుకు పోయామన్నారు. ఏడు నెలలుగా చేసిన ప్రయత్నాలు ఈరోజు ఫలించాయి. ప్రధాన మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించారు. అసాధ్యమనుకున్నది సాధ్యమైంది. ఇది విశాఖ ప్రజల అభీష్టం..కార్మికుల శ్రమ, విశాఖ ఉక్కును మళ్లీ కాపాడుకోగలిగాం రూ.11440 కోట్లు రివైవ్ ప్యాకేజీ ఇవ్వడం అరుదైన అనుభవమన్నారు.. స్టీల్ ప్లాంట్‌కు 20 వేల ఎకరాల భూమి ఉంది. ఏ స్టీల్ ప్లాంట్‌కు ఇంత భారీ భూమి లేదు. అందరం కలిసి కష్టపడి స్టీల్ ప్లాంట్‌ను అభివృద్ధి బాటలో నడిపించి మంచి పేరు తీసుకురావాలని కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నా అని చంద్రబాబు తెలిపారు. మనపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి,కేంద్రానికి నమ్మకం ఉందన్నారు.కచ్చితంగా కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ఒక విజన్‌తో ముందుకు తీసుకుని వెళ్దామన్నారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు అరుదైన గౌరవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** రాష్ట్రంలోని మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ మోనుమెంట్స్ ఫండ్(డబ్ల్యుఎంఎఫ్) జాబితాలో చోటు దక్కింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ఆవశ్యకతను డబ్ల్యుఎంఎఫ్ గుర్తించింది. మూసీని ప్రక్షాళన చేయకపోతే ఉస్మానియా ఆసుపత్రి, హైకోర్టు,సెంట్రల్ లైబ్రరీ,సిటీ కాలేజ్,మహిళా యూనివర్సిటీ,ఇతర చారిత్రక కట్టడాలకు మూసీ కాలుష్యంతో ముప్పు పొంచి ఉందని పేర్కొంది. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టుతో చారిత్రక కట్టడాల పరిరక్షణకు మార్గం సుగమమవుతోందని డబ్ల్యుఎంఎఫ్ స్పష్టం చేసింది. ఇప్పటికే మూసీ ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్లకు సంబంధించిన మార్కింగ్ చేయడంతో పాటు ఇండ్లను కూడా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే.



లండన్‌లో కుటుంబసభ్యులతో మాజీ సీఎం జగన్

# గర్వపడేలా చేశావు.. చిన్న కుమార్తెను అభినందిస్తూ మాజీ సిఎం జగన్ భావోద్వేగ ట్వీట్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ట్విటర్ వేదికగా తన సతీమణి భారతి, వారి ఇద్దరు కుమార్తెలతో కలిసిఉన్న ఫొటోను ట్విటర్ లో షేర్ చేశారు. ఈ సందర్భంగా చిన్న కుమార్తె వర్షారెడ్డిని అభినందిస్తూ.. మేము గర్వపడేలా చేశావని పేర్కొన్నారు. జగన్ తన సతీమణి భారతితో కలిసి లండన్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. వారి చిన్నకుమార్తె వర్షారెడ్డి లండన్ లోని ప్రతిష్టాత్మక కింగ్స్ కాలేజ్ నుంచి ఎంఎస్సీ ఫైనాన్స్ పట్టా అందుకుంది. ఈ క్రమంలో ఈనెల 16న జరిగిన కుమార్తె డిగ్రీ ప్రధానోత్సవ స్నాతకోత్సవంలో సతీమణితో కలిసి జగన్ పాల్గొన్నారు. ప్రపంచ ప్రతిష్టాత్మక కింగ్స్ కాలేజ్ నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఫైనాన్స్) పట్టా అందుకున్న సందర్భంగా కుమార్తె వర్షారెడ్డిని జగన్ మోహన్ రెడ్డి అభినందిస్తూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ లో సతీమణి భారతి, ఇద్దరు కుమార్తెలతో ఉన్న ఫొటోను షేర్ చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన కింగ్స్ కాలేజ్ లండన్‌లో చదివి పట్టభద్రురాలవడంతోపాటు, డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధించి మాకు ఎంతో గర్వకారణమయ్యావు. ఆ దేవుడి ఆశీస్సులు నీపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్న అంటూ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ లో పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ ఈ నెల 14న లండన్ పర్యటనకు కుమార్తె డిగ్రీ తీసుకునే కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం సీబీఐ కోర్టు అనుమతితో వెళ్ళారు.

# ప్రైవేటు బస్సును ఢీకొన్న టిప్పర్

>> తంజావూరు జిల్లా కుంభకోణంకు చెందిన ప్రశాంత్ మృతి చెందారు. అలాగే భానుప్రకాష్‌రెడ్డి, చిన్నయ్య, సుబ్రమణ్యం, శివాని, కార్తీక, తేనేశ్వరీలు చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వివేక్‌కుమార్, చరిత, శరవణ, రాజశేఖరన్, మౌనిక, దిలీప్, సెల్వసుందర్, హాసినిరెడ్డి, సెల్వరాజ్‌లు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రతిరోజు తిరుపతి నుండి తమిళనాడులోని మధురైకు రాత్రి 9.45 గంటలకు వెళ్తుంది. ప్రతిరోజు తరహాలోనే గురువారం రాత్రి 9.45 గంటలకు ఈ బస్సు తిరుపతి నుండి మధురైకు బయలుదేరింది. స్లీపర్ బస్సు కావడంతో తిరుపతి నుండి బస్సు బయలుదేరిన కొద్ది సమయానికే ప్రయాణీకులు నిద్రలోకి జారుకున్నారు. ఈ క్రమంలో బస్సు చిత్తూరు-తచ్చూరు రహదారి నిర్మాణ ప్రదేశంలో చిత్తూరు-చెన్నై జాతీయ రహదారిలో గంగాసాగరం గ్రామం వద్దకు చేరుకొంది. అదే సమయంలో జాతీయ రహదారి పనులు చేస్తున్న ఓ టిప్పర్ మట్టి లోడ్డు తీసుకెళ్తు బస్సును ఓ ప్రక్కగా ఢీకొంది. టిప్పర్ ఒక్కసారిగా బస్సును ఢీకొనడంతో బస్సులో ప్రయాణీస్తున్న ప్రయాణీకులు ఒక్కసారిగా భయాందోళనలు చెంది పెద్దగా కేకలు పెట్టారు. అప్పటికే జరుగాల్సిన ప్రమాదం జరిగిపోయింది. టిప్పర్ జోరుగా బస్సును గుద్దడంతో బస్సు చిన్నపాటి గుంతలో పడిపోయింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు మృత్యువాత పడ్డారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. అప్పటికే సమాచారం తెలుసుకున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ సంఘటనా స్థలం చేరుకొని పరిశీలించారు. ఆపై చీలాపల్లి సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలెక్టర్ పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కోరారు. ఈ ఘటనను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కడప fb.com/vaartha

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 350 పేజీలు: 10+4 వెల: 6.50


పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌కు 14యేళ్ల జైలు శిక్ష 5లో

ఇవి రంగంలో పెట్టుబడుల హబ్‌గా భారత్: పిఎం మోడీ

# పేదలకు భూపంపిణీ చర్యలు

గ్రామాల్లో 3, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం

వచ్చే ఆర్థికసంవత్సరం నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ

పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం తక్షణమే ఆరంభం

అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కుకు కేంద్రం నిధులివ్వడంపై సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు

నిషేధిత భూములపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు


శుక్రవారం కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్, మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ.జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాం తాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్య మంత్రి ఆదేశించారు. శుక్రవారం ఏపీ సచివాల యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, పోల వరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణ పనులు, పేద లకు భూమి పంపిణీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. 2024-25 ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం అవసరమైన రూ.700కోట్ల నిధుల్ని ఎన్సీడీసీ నుంచి తీసుకునేందుకు పౌరసరఫ రాల కార్పోరేషన్ కు బదిలీ చేసేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. ఏపీ ఫెర్రో అల్లాయిస్ ఉత్పత్తిదారుల విద్యుత్ సుంకంలో గతంలో ఇచ్చిన తగ్గింపుల్ని మరో ఆరునెలలు పొడిగించాలని నిర్ణయించారు. 62 నియో జకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అన్న క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి మెరుగ్గా ఈపథకం అమలు చేయాలని నిర్ణయించింది. తోటపల్లి బ్యారేజ్ మీద హైడ్రో విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు.

తల్లికి వందనం పథకం అమలు విషయంపై లోతైన చర్చ జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తల్లికి వందనం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం డబ్బులు వేసిన వెంటనే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నదాత సుఖీభవ వేయాలని నిర్ణయించారు. ఇక పోలవరం డయాఫ్రామ్ వాల్‌ను వెంటనే ప్రారంభించామని నిర్ణయించారు. రాధాజాని అమరావతి పనులు కూడా వెంటనే ప్రారంభమ వుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేబినెట్ భేటీలో చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశిం చారు.ఫ్రీ హోల్డ్ లాండ్స్‌పై కేబినెట్‌లో సుదీర్ఘ చర్చ. 12 లక్షల ఎకరాలు విడుదలపై చర్చించారు.ఇన్‌చార్జి మంత్రులను జిల్లాల వారీగా మీటింగ్ పెట్టి, సమీక్ష చేసి, వచ్చే కేబినెట్ సమావేశానికి నివేదికలు తీసు కురావాలని నిర్ణయిం చారు.జీఎస్‌డి వృద్ధి సాధించేందుకు >>2



## 31 నుంచి పార్లమెంటు

ఫిబ్రవరి 1నే సాధారణ బడ్జెట్

ఎనిమిదోసారి పద్దులు సమర్పించనున్న సీతారామన్

ఫిబ్రవరి 13 దాకా సమావేశాలు 2లో

మలివిడత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 దాకా..

# విశాఖ ఉక్కుకు కొత్త ఊపిరి

రూ.11,440 కోట్ల ప్యాకేజిని ప్రకటించిన కేంద్రం

ప్రైవేటుపరం కాదని హామీ

ఇది చరిత్రాత్మక నిర్ణయం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సిద్ధమైన కేంద్రం రూ.11 వేల 440ల తో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్‌కు తిరిగి పూర్వవైభవం వస్తుందనే అభిప్రాయం వ్యక్తమగుతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతీసారీ కూడా ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కుశాఖ మంత్రి కుమార స్వామితో సమావేశమై స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం చర్చలు జరుపుతూనే ఉన్నారు. ఇటీవల ప్రధాన మంత్రిని కలిసినప్పుడు కూడా విశాఖ ఉక్కు పరిశ్రమకు అవసరమైన ఆర్థిక సహాయం కావాలని చంద్రబాబు కోరారు. దీనిపై విభిన్నకోణాల్లో చర్చలు జరిపిన తర్వాత కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీని ఆమోదించింది. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థం ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారాం 202324లో రూ. 4548.86 కోట్లు, అలాగే 202223లో రూ.2858.74 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఈ క్రమంలో వర్కింగ్ క్యాపి టల్ కోసం చేసిన అప్పులు పెరగడంతో ఈ పరిశ్రమకు నష్టాలు వెంటాడాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్‌పైన ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడం, సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్రక టనతో ముందడుగు పడినట్లైంది.

**చరిత్రాత్మక నిర్ణయం - చంద్రబాబు:** స్టీల్ ప్లాంటుకు కేంద్ర ప్యాకేజీ చరిత్రాత్మకనిర్ణయమని సీఎం చంద్రబాబు అన్నారు.ఇదిఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయమని చంద్ర బాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేంద్ర ప్యాకేజీపై ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నిర్మలాసీతారామన్,కుమారస్వామికి సైతం ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.ఈ రోజు ఉక్కుతో చెక్కిన ఒక చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుందంటూ సీఎం చంద్రబాబుట్వీట్ చేశారు. విశాఖస్టీల్ ప్లాంట్‌కు రూ.11440 కోట్ల సాయంపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన చేస్తున్న వీడియోనూ ఈ ట్వీట్‌కు జత చేశారు. ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కేంద్రం యొక్క స్థిరమైన ప్రయత్నాలకుప్రతిస్పం దనగా వైజాగ్ స్లీట్‌ప్లాంట్‌కు రూ. 11140కోట్లు కేటా యించారని చంద్రబాబుసంతోషం వ్యక్తం చేశారు.

**కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు హర్షం:** విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రత్యేక ప్యాకేజీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రివైవల్ ప్యాకేజీ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ నష్టాలను అధిగమిం చేందుకు కేంద్ర ప్రత్యేకప్యాకేజీ ఉపయుక్తమవు తుందని రామ్మోహన్ తెలిపారు. ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాటకు ప్యాకేజీ దోహదం పడుతుందని వెల్ల డించారు.ఏపీ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని కేంద్రమంత్రి పేర్కొన్నారు.



## నేడు రాష్ట్రానికి అమిత్‌షా

సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌తో కీలక సమావేశం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల18 సాయం త్రానికి ఏపీ వస్తున్నారు.రెండురోజుల పాటు ఆయన విజయవాడ పరిసరాలల్లో పర్యటిస్తారు. ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసు కుంటున్నాయనే నేపథ్యంలో అమిత్‌షా పర్యటనకు ప్రాధాన్యత పెరిగింది. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తయింది. పాలనా పరంగా రాజకీయం గా ఏడు నెలల పనితీరు పైన సమీక్ష మొదలు అయింది. ఇదే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అమరావతికి వస్తున్నారు. సీఎం చంద్ర బాబు నివాసంలో డిన్నర్‌కు హాజరు కానున్నారు. పవన్‌తో పాటుగా కూటమి ముఖ్యనేతలతో అమిత్ షా ప్రత్యేకంగా సమావేశంకానున్నారు. ఈ సమా వేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉం దని తెలుస్తోంది. ఈ మేరకు అధికారి కంగా షెడ్యూల్ ఖరారైంది. ఢిల్లీ నుంచి >>2


## తమాషాలు చేస్తే ఇబ్బందులే..

మంత్రివర్గ సహచరులను హెచ్చరించిన సిఎం చంద్రబాబు


**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** తమాషాలు చేయకండి. ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకొండి,ఏం కాదనే ధీమాతో వ్యవహ రించారో ఇబ్బంది పడతారని చంద్రబాబు టీడీపీకి చెందిన తన మంత్రి వర్గ సహచరులకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం.విధి నిర్వహణ విషయంలో సీఎం చంద్రబాబు ఎంత కచ్చితంగా ఉంటానో నన్ను 40ఏళ్ళగా అనుసరించి ఉన్న మీకు నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వ్యూహాత్మక తప్పిదాలతో అధికారం కొల్పోయాం,.మళ్ళీ ప్రజా మద్దతుతో గెలిచాం.విజయం సాధించగానే అంతా మన సన్నుల్లో ఉం డాలను కోవడం సరిరాదు. మారండండి తాజాగా, అలసత్వం ప్రద ర్శించిన పలువురు మంత్రులు, ఎంపీలపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు కావాల్సింది ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు..నాకు కావాల్సింది ఫలితాలు అని వారితో నిర్మొహమాటంగా చెప్పారు. ముఖ్యంగా, సోషల్ మీడియా వినియోగంలో విఫలమయ్యారంటూ చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో, పార్టీ సమా వేశానికి ఎంపీలు రాకపోవడం ఏంటని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును ప్రశ్నించారు.పార్టీ సమావేశం కంటే ఇతర పనులే ముఖ్యమా? అని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రుల సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి సమస్యలను ఇన్చార్జి మంత్రులకు చెప్పి పరి ష్కరించాలని,ఎమ్మెల్యే తప్పు చేస్తే ఇన్చార్జి మంత్రిదే బాధ్యత >>2

## కేసులు పెండింగ్ పెట్టకండి

విజిలెన్స్ కేసులపై 3 వారాల్లో నివేదిక ఇవ్వాలి: డి.సిఎం పవన్



**విజయవాడ, జనవరి17, ప్రభాత వార్తప్రతి నిధి:** ఉద్యోగుల పనితీరు మీద సున్ని తమైన విజిలెన్స్ ఉండాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యా నించారు. వారు అప్రమత్తంగా, అత్యుత్త మంగా పని చేయడానికి ఇది ఉప యోగ పడుతుందన్నారు. ఉద్యోగుల నిజాయతీ, పనితీరు, నిబద్ధతకు అది ఓ సూక్ష్మదర్శ నిలా పని చేస్తుందన్నారు. అయితే ఉద్యో గులపై నమోదు అవుతున్న విజిలెన్స్ కేసులు, శాఖా పరమైన విచారణలు, దర్యాప్తులు, చర్యలు ఏళ్ల పాటు పెండింగ్ లో ఉండిపోవడం ఉద్యోగుల పని తీరుపై ప్రభావం చూపిస్తుంద్ధి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.శుక్రవారం ఆయన తన పరిధిలోని మంత్రిత్వశాఖాది కారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన క్రమశిక్షణ చర్యలు, శాఖపరమైన విచారణలకు సంబంధించినవి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అంశంపై ఉప ముఖ్యమంత్రి దృష్టి సారించారు. పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్. డబ్ల్యూ.ఎస్., అటవీ, పర్యావరణ శాఖల్లో ఉన్న విజిలెన్స్, ఏసీబీ, శాఖా పరమైన కేసుల వివరాలు, అవి ఎంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి, అందుకుగల కారణా >>2




గంగా సాగరం వద్ద ఘోర ప్రమాదం

## ప్రైవేటు బస్సును ఢీకొన్న టిప్పర్

నలుగురు మృతి

15 మందికి తీవ్రగాయాలు

**చిత్తూరు, జనవరి 17 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో గుడిపాల మండలం గంగాసాగరం వద్ద గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుండి ప్రయాణీకులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సును జాతీయ రహదారి పనులు నిర్వహిస్తున్న ఓ ట్రిప్పర్ మట్టి లోడ్డుతో వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సంఘటనా స్థలంలోనే నలుగురు మృతి చెందగా, 15 మంది ప్రయాణీకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన వారిలో తిరుపతికి చెందిన ఇద్దరు వుండగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు వున్నారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయా ణిస్తున్న తిరుపతి సప్తగిరి నగర్‌కు చెందిన ఎం.పొంచాద్రి(33), తిరు పతి ఎన్జీఓ కాలనీకి చెందిన కె.శ్రీధర్(21), తమిళనాడు రాష్ట్రం కన్యా కుమారి జిల్లా తొవలా తాలుకాకు చెందిన జీవ(40), >>2

వార్త

మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని, మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.

-రాజాజీ

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్రప్రభుత్వాలు కానీలెక్కలేనన్ని నిధులతోపథకాలు ప్రవేశపెట్టాయి. మనరాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులుతీసుకోవల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాలదాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. అవన్నీకలిసి ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులోకొన్ని వ్యాధులను నియంత్రించడానికి డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిలో ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూ వీరు అనే తేడాలేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులువస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రాణాలు వదులుతున్నారు. ఒక్కొక్క వ్యాధికి ఒక్కొక్క చరిత్ర ఉంది. నిన్నమొన్నటి వరకు ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా వ్యాధిఛాయలు ఇంకా పూర్తిగా కనుమరుగుకాలేదు. వ్యాధిసోకి ఎందరో మరణించిగా, మరెందో మృత్యువు అంచుకుచేరి బతికి బయటపడ్డారు. అలాంటి వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఎక్కు వగా కరోనా నివారణకు వాడిన మందులు ప్రభావంతో గుండెజబ్బులు,కిడ్నీవ్యాధులు,బలహీనత, ముఖ్యంగా రోగనిరోధక శక్తి తగ్గిపోతున్నదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆనాడు అగ్రరాజ్యమని విర్రవీగే అమెరికా లాంటి దేశం కూడా చిగురుటాకులా వణికింది. ఇక ప్రజా రోగ్యంపై దాడిచేస్తున్న స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్‌గున్యా, తదితర వ్యాధుల నుంచి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడిన దాఖలాలు ఉన్నట్లు వైద్యులు చెప్తున్నారు. అయితే మధుమేహం,గుండెపోటు, రక్తపోటు తదితర వ్యాధులున్నవారు వాటిని తట్టుకోవడం కష్టమని, వారు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సలహా ఇస్తున్నారు.ఇప్పుడు తాజాగా మరొక కొత్తవైరస్ ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే దేశంలో ఏడెనిమిదిమందికి ఈ హెచ్‌ఎంపీవీ సోకినట్లు వార్తలు అందుతున్నాయి.అయితే ఇది అంత ప్రమాదకారి కాదని, గతంలో ఈ వ్యాధిని గర్తించినట్లు కూడా వైద్య నిపుణులు చెబుతున్నారు. మాస్క్, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం లాంటిచర్యలతో ఇది సోకకుండా చూసుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వ్యాధుల నుంచి బయటపడాలంటే రోగనిరోధక శక్తి అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు,ఆయుర్వేదిక్, హోమియో, అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యనిపుణులందరూ శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు.ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడంలేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. ప్రజలకు కూడా ఈ వాస్తవాలు తెలుసు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు?తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో,వారం రోజుల్లోనో పెరిగేదికాదు. బాల్యం నుంచే సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన ఆహారం అందివ్వాలి.ఇవి ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పౌష్టికాహార లోపంతో కోట్లాదిమంది ముఖ్యంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అల్లాడుతున్నవారు కోట్లసంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తిఎలా వస్తుంది? ఎక్కడి నుండి వస్తుంది. మరొకపక్క ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ధూమపానం, మద్యపానం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఒక్క మాటలో చెప్పాలంటే మద్యపానం, ధూమపానం ఈ రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలని చెప్పొచ్చు. ఒకటి రాక్షసి అయితే మరొకటి పిశాచి. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరులను మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో ఏదోనియంత్రణ చేస్తున్నట్లు చెబుతున్నారు. కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటు పడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు సిగరెట్లు సరదాగా ప్రారంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. దేశంలో రోజూ అయిదారువేల మంది కొత్తగా ధూమపానానికి అలవాటు పడుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. చుట్టా, బీడీ, సిగరెట్, హుక్కారూపు రేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకే. ప్రపంచవ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండోస్థానంలోఉంది. రోగాలు పెంచడానికి కూడా మద్యపానం, ధూమపానం రెండూ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాయి. ఇదే కాదు కల్తీకూడా ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇలాంటి విఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నాయి.రోగనిరోధక శక్తి తగ్గిపోతున్నది. ఈ పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.

జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రులకు, జ్ఞానవంతునిగా చేసిన ఉపాధ్యాయులకు మించిన గౌరవించతగినవారు లేరని తెలుసుకో.



తిరువళ్ళువర్

జ్ఞానం వంశపారంపర్య హక్కు కాదు, ఎవరికి వారు కష్టపడి ఆర్జించుకోవల్సిందే.



హెన్రీఫోర్డ్

# తెలుగుపై ఆర్భాటాలే తప్ప ఆచరణ ఏది?

**ప్రభుత్వానికి సంబంధించిన అనేక శాఖలు అధికారికంగా విడుదల చేస్తున్న జీవోలు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఆంగ్లంలో ఉండడంతో ముఖ్యంగా సామాన్య ప్రజలు అవగాహన చేసుకోలేకపోతున్నారు. ఫలితంగా అటు శాంతి భద్రతలపైన, ఇటు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం పడుతున్నది. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇచ్చిన ఆదేశాలు అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియందికాదు. స్థానిక భాష కొంతైనా వచ్చి ఉండాలని ఆనాటి బ్రిటీష్ పాలకుల నిర్ణయం మేరకే 1816లో భారత్‌లో అడుగుపెట్టిన ఆనాటి సివిల్ సర్వీస్ ఉద్యోగులు చార్లెస్ ఫిలిప్స్‌బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమేకాక ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలకు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. కానీ ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనైనా తెలుగుకు ద్రోహం జరగకుండా త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.**

దామెర్ల సాయిబాబ

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, అవశ్యకత గురించి పెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడంతో కాలగర్భంలో కలిసిపోతున్నాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్శీ,ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించినమేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీ.పూ నాటికే తెలుగు భాష ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. క్రీ.పూ 200 సంవత్సరాల నుంచి తెలుగు ఉనికిని చాటే శాసనాలు ఎన్నోఉన్నాయి. కడపజిల్లా కులమల్లులో ఎర్రగుడిపాడు వద్ద లభించిన శాసనాలు క్రీ.శ 575కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళవంశానికి చెందిన రాజు ఎరికల్ ముతిరాజ్ ధనుంజయుడు చెక్కించినట్టు చరిత్ర చెబుతున్నది. అంతకుముందు కూడా శాతవాహన రాజు హాలుడు క్రీ.శ ఒకటో శతాబ్దంలో సేకరించి గాథాసప్తశతిలో ఎన్నో తెలుగు పదాలున్నట్లు చరిత్రకారులు వివరిస్తున్నారు. భారతదేశం నుంచే అరబ్బులు ఆఫ్ఘన్‌లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటీష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతో పాటు సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు మరుగునపడిపోయాయి. అలా అని మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమవాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచ వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇదంతా తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్నప్రయత్నాలే. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టిపారేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం,అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిన మాట వాస్తవమే కావొచ్చు. సాంకేతికంగాఎంతో అభివృద్ధిచెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులు పెట్టొద్దని చెప్పడంలేదు. ఆంగ్లం నేర్చుకోవద్దని కూడా చెప్పడం లేదు. అన్యభాషలను ద్వేషించమని కూడా కోరడంలేదు.కానీ మాతృభాషపైన అభిమానంపెంచుకోవడం ఏమాత్రం తప్పుకాదు. తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. ఇంగ్లీషు చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది.తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి

ఒక్క మాట

అయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకనాడు హిందీతో పోటీపడిన తెలుగు రానురాను తగ్గిపోతున్నది. దేశభాషల్లో ప్రథమస్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాలీ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండో స్థానాన్ని ఆక్రమించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడోస్థానంలో ఉండేది. కానీ2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థానానికి మరాఠి భాష ఎదిగింది.2001లో 6.99శాతం ఉన్న మరాఠిభాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగింది. ఫలితంగా తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది. ఇలా ఇతరభాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నట్లు గణాంకాలే వెల్లడిస్తున్నాయి. తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు ఏ మాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే త్రికరణశుద్ధి స్పష్టమవుతున్నది. తెలుగు భాషను అమలు చేసేందుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. అవి ఏమేరకు అమలవుతున్నాయో పట్టించుకునేవారే లేకుండా పోయారు.పేరుకే అధికార భాషాసంఘాన్ని ఏర్పాటుచేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ రెండు అధికారభాషా సంఘాలు ఏర్పడ్డాయి. తెలుగురాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్య తీసుకునే అధికారం కట్టబెట్టలేదు. ఆ అధికార భాషా సంఘాలు అలంకారప్రాయంగా మారిపోయాయి. ఎట్టకేలకు ఈనెల మొదటివారంలో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇకనుండి ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులో కూడాఇస్తున్నట్లు ప్రకటించారు.ఆ తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి కూడా ప్రభుత్వానికి సంబంధించిన ఆదేశాలు,ఉత్తర్వులు తెలుగులోకూడా ఇస్తామని ప్రకటించడం కొంతలోకొంత ఊరటకలిగించే విషయం.ఇది ఆహ్వానించదగిన పరిణామం. ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల్లోని తీర్పులు ఇప్పటివరకు అన్నీ ఆంగ్లంలో ఉండడంవల్లప్రజలు పడిన,పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి పోలీసు అకాడమీ క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. చార్జ్‌షీట్ పకడ్బందీగా తయారుచేసి దాఖలు చేయకపోవడంవల్ల కేసులువీగిపోతున్నాయనే విమర్శలు దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ క్షేత్రస్థాయిలో దాదాపు ఐదారువేల మంది పోలీసు ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించారు. ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో అభియోగపత్రాలు తయారుచేయిస్తున్న విషయం వెలుగు చూసింది. తాము చెప్పదలుచుకున్నది పూర్తిగా స్పష్టంగా వివరించలేకపోతున్నారు. బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో ముఖ్యాంశాలను కూడా ప్రస్తావించలేకపోతున్నారు. బాధితులు చాలావరకు ఆంగ్లభాషలో పరిజ్ఞానం లేకపోవడంవల్ల చార్జిషీట్‌లో ఏమి రాసారో వారికే తెలియకుండాపోతున్నది. ఫలితంగా న్యాయస్థానాల ముందుకు వచ్చేసరికి బాధితులు కోర్టుకు విన్నవించేది ఒకటి అయితే పోలీసులు తయారు చేసిన అభియోగపత్రంలో మరొకటి ఉండడంతో ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ఇదిఒక్క పోలీసుశాఖకు సంబంధించిన ఉదాహరణమాత్రమే. ప్రభుత్వానికి సంబంధించిన అనేక శాఖలు అధికారికంగా విడుదల చేస్తున్న జీవోలు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఆంగ్లంలో ఉండడంతో ముఖ్యంగా సామాన్యప్రజలు అవగాహన చేసుకోలేకపోతున్నారు. ఫలితంగా అటు శాంతిభద్రతలపైన,ఇటు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభావం పడుతున్నది. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇచ్చిన ఆదేశాలు అమలకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియందికాదు.స్థానిక భాష కొంతైనా వచ్చి ఉండాలని ఆనాటి బ్రిటీష్ పాలకుల నిర్ణయంమేరకే 1816లో భారత్‌లో అడుగుపెట్టిన ఆనాటి సివిల్‌సర్వీస్ ఉద్యోగులు చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగుభాషను నేర్చుకోవడమేకాక ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలకు మరిచిపోలేని సేవలు అందించారు.సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగుగురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. కానీ ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన తెలుగురాష్ట్రాల్లోనైనా తెలుగుకు ద్రోహం జరగకుండా త్రికరణశుద్ధిగా కృషిచేయాలి. •

# సమన్వయమే సమస్యకు పరిష్కారం

కనుమ ఎల్లారెడ్డి

గత 15 నెలలుగా భీకరంగా సాగుతున్న హమాస్, ఇజ్రాయెల్ పోరు ఖతర్, ఈజిప్ట్‌ల సహాయ సహకారాలతో ముగియనున్నది. కాల్పుల విరమణ అనేది ఓ శాంతి ప్రక్రియ. ముందు నుంచి ఇరువైపులా బంధీల విడుదలే ఓ అవరోధంగా ఉండింది. ఖతర్ చేసిన కృషి ఫలితంగా ఇరువైపులా బంధీల విడుదలకు మార్గం సుగమమైంది. ఇజ్రాయెల్ కాల్పులలో దాదాపు 46 వేలకు మంది పైగా హతమయ్యారు. వీరిలో చిన్నారులు, మహిళలే ఎక్కువ మంది అంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. గాజ పూర్తిగా భస్మీపటలం అయింది. ఎక్కడ చూసినా శిథిలశకలాలే దర్శనమిస్తున్నాయి. అన్నార్తుల ఆకలి కేకలు మామూలే. వాటిని చూడలేక ఖతర్ ముందడుగు వేసింది. పలు ధపాలుగా చర్చించి శాంతికి బీజం వేసింది. ఇప్పుడు రెండు కూడాఅంతే. అటు హమాస్ చెరలో ఉన్న వారిని ఇటు ఇజ్రాయెల్ చెరలో ఉన్న వారిని విడుదల చేయాలి. ఈ దిశలో రెండు కూడా నిబద్ధత చూపాలి. ఇప్పటికే అనుకోని నష్టం జరిగిన దరిమిళ శాంతి మంత్రం ఫలించింది. ఒక ప్రక్క బైడెన్ దీనికి సహకారం అందించిన, ట్రంప్ ప్రకటన గాజాను బెంబేలెత్తించింది. ఇక కొద్ది రోజులలో ట్రంప్‌అధికారం స్వీకరిస్తున్న నేపథ్యంలో కాల్పులవిరమణ జరగటం ముదావహం. హమాస్, ఇజ్రాయెల్ శాంతికి ఒప్పందం కుదుర్చుకున్నాయి. మరి రష్యా, ఉక్రెన్ దేశాలు పరస్పర దాడులతో యుద్ధాన్ని మరో కోణంలోకి తీసుకెళ్లాయి. వీటికి అంతం ఎప్పుడో, ఖతర్ మాదిరి రెండుదేశాలను సమన్వయం చేయాలి అంటే ఏ దేశం ముందుకువస్తుందో అని విశ్వం ఎదురుచూస్తోంది. అటు జెలెన్స్కి, ఇటు పుతిన్ మంకు పట్టు వీడటం లేదు. రష్యా కొత్తగా పోలెండ్ సమీపంలో దాడులు చేస్తుండటంతో నాటో అప్రమత్తమైంది. రష్యా క్షిపణులు, డ్రోన్లను కూల్చివేశామని ఉక్రెన్ ప్రకటిస్తున్న రష్యా బెదరడంలేదు. బ్రిటన్, అమెరికా సరఫరాచేసిన వాటితో ఉక్రెన్‌రష్యాపై దాడి చేసింది. ఈ దాడులకు రష్యాలోని కెమికల్ ఫ్యాక్టరీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతటితో ఆగక ఉక్రెన్, రష్యా క్షిపణులను, డ్రోన్లను కూల్చివేశామని ప్రకటించింది.ఇలా దాడి ప్రతిదాడులతో అశాంతి రాజేసుకుంటుంది. ఇక శాంతికి మార్గం ఎక్కడ అనే ప్రశ్నతలెత్తుతుంది. రష్యా, భారత్‌కు అత్యంత మిత్రదేశం కనుక శాంతికి భారత్ ముందుకు రావాలి. ఇక కొద్దిరోజులలో అధికారం చేపట్టే ట్రంప్‌కూడా ముందురష్యా, ఉక్రెన్ దేశాల మధ్యశాంతికి దృష్టి పెట్టాలి. బహుశా ట్రంప్ ఆలోచన కూడా ఈ విధంగానే ఉండవచ్చు. లేకపోతేమోడీ, ట్రంప్ కలసి రెండు దేశాలను శాంతిచర్చలకు పిలుస్తేఫలితం ఉంటుంది. అందుకున్యూఢిల్లీ వేదిక అయితే బాగుంటుంది. ట్రంప్‌మధ్యవర్తిత్వం పుతిన్ ఒప్పుకుంటాడా అనేదిసందేహంగా ఉంది.పుతిన్‌ను ఒప్పించే బాధ్యత భారత్ తీసుకోవాలి. అమెరికా మాట ఏలాగూ జెలెన్స్కి వింటాడు కనుక శాంతి చర్చలకు ముందడుగు పడవచ్చు. ఇక్కడ ఖతర్ దేశాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.భారత్ చెబుతున్న మాటలలో బుద్ధుడు చేసినబోధనలు జ్ఞప్తికిరావాలి. అభివృద్ధికిబాటలు పడాలి అనేనినాదంతో రష్యాను ఒప్పించాలి. రష్యా, ఉక్రెన్ దేశాలు కూడా దాడులు ఆపి విశ్వశాంతికి కృషిచేయాలి. ఈయుద్ధం ఆగిపోవాలి అంటే ట్రంప్‌తో జరుగుతుందో, భారత్‌తో జరుగుతుందో,లేకపోతే భారత్,అమెరికా రెండింటి సహకారంతో యుద్ధం ఆగిపోతే ప్రపంచం ఊపిరి పీల్చుకుంటుంది. •

# ప్రజావాక్కు



## అక్రమ దందా

రాష్ట్రంలో మినరల్‌వాటర్ పేరిటకోట్ల రూపాయల అక్రమ వ్యాపారంమూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. పల్లెలు,పట్టణాలు,నగరాలలో గుర్తింపులేనివాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌ల వైపు చూడడం లేదు. ఒక్కో వాటర్ క్యాన్ కి రూ.20 నుండి 30 వరకు వసూల్ చేయటం జరుగుతుంది. మినరల్‌నీళ్లు తాగడం వల్ల కీళ్ల నొప్పులు, అనారోగ్యంబారినపడుతున్నారు.వాటర్ క్యాన్‌లను శుభ్రం చేయకపోవడంవల్ల అడుగుభాగంలో నాచులాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆనీళ్ల ప్రజలుతాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. ప్రజల్లారా మినరల్ వాటర్ సేవించకండి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

## చట్టాలను అమలు చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టబోయే ఆత్మీయ భరోసా కార్యక్రమం సామాజిక సంక్షేమ పరంగా సముచితం అయింది. ఉపాధిహామీని ప్రామాణికంగా తీసుకొని అమలు చేయడం వల్ల కూలీలా సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దానివల్ల పని దినాలుపెరిగే అవకాశంఉంది.దానివల్ల ఊళ్లలో ఆస్తుల సృష్టి జరిగే అవకాశం ఉంది. కాని రెండు షరతులు కూడా చెప్పాలి. కూలి రేట్లు పెంచవలసిన అవసరం ఉంది. అంత మాత్రమేకాదుమరింత వ్యవసాయయోగ్యంగా కూడా మార్చవలసిన అవసరం ఉంది. మొత్తం మీద ఆత్మీయ భరోసా భూమి లేని నిరుపేదలకు ఒక రక్షణ కవచం లాగా ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

-భారత అవినాష్, జనగామ

## చెత్త కుప్పలతో జనానికి తిప్పలు

రోడ్లపక్కన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి. కొద్దిమంది మాత్రమే ఇళ్లలో చెత్త డబ్బాలు వాడుతున్నారు. ఎక్కువ మంది ఇళ్లలోని తడి, పొడి చెత్తను తీసుకొచ్చిరోడ్లపై,మురుగుకాలువలలో పడేస్తున్నారు. పలుప్రాంతాల్లో చెత్తను సేకరించే వాహనాలు నిత్యం రాకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోతుంది. వ్యర్థాలు కుళ్లి దోమలు పెరిగి జ్వరాలు వస్తున్నాయి.

-సి. చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

## అధిక పన్నులు వసూలు చేయాలి

తెలుగు రాష్ట్రాల్లో కోడి పందేలను తమిళనాడు లోని మదురై జిల్లాలో ప్రతియేటా నిర్వహించే క్రూర సాహస క్రీడ జల్లికట్టును ఎన్నిచట్టాలను చేసినా ఈమారణహోమాన్నిఆపలేక పోతున్నాయి.కోడిపందేలలో కోళ్లు జల్లికట్టులో మనుషులు అత్యధిక సంఖ్యలో మరణాలు,గాయాలపాలవుతుండడం చూస్తున్నాం. కోడి పందేలలో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని వార్తలొచ్చాయి. చట్టాలు ఓడిపోయాయి. ఈఅవమానం లామే కర్లది, న్యాయస్థానాలది.ఇంకా ఎక్కువమాట్లాడితే పోలీసులదీ కూడా. దీనికి ఒక్కటే పరిష్కారం.జల్లికట్టులాగే కోడిపందేలకూ చట్టబద్ధత కల్పించాలి.వీటిని నిర్వహించేవారిదగ్గర్నుంచి అధిక పన్నులు వసూలుచేయాలి.రాష్ట్రాలకు రాబడి పెరుగుతుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## వారానికి 90 గంటల పాటు పని చేయాలా?

కొన్ని రోజుల క్రితం ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వారానికి 70 గంటలు పనిచేయాలని చెప్పారు. అది మరువక ముందే ఇప్పుడు ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ ఎన్ సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? ఆదివారం పూట కూడా పని చేయించలేకపోతున్నందుకు బాధపడుతున్నాను అని ఆయనఅన్నారు.నారాయణమూర్తి70గంటల పని దినాన్ని గురించి చెప్పినప్పుడు కర్ణాటకలో దాన్ని అమలు చేయడానికి చేసిన ప్రయత్నాలు ఐటీ ఉద్యోగులు తిప్పికొట్టడం ఈ సందర్భంగా గమనార్హం.కార్పొరేట్ మతశక్తు ల కూటమిగాకేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా పని గంటలను పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలి

గృహ అవసరాల కోసం విద్యుత్ శక్తి సరఫరాలో హెచ్చుతగ్గులు నివారించుటకు ప్రతి వాడలలో వినియోగదారుల అవసరం, వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని తగు సామర్థ్యంగల కరెంటు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటుచేశారు.దీనివలన వినియోగదారులకు నాణ్యమైన కరెంటు సరఫరా జరుగుతున్నదనడంలో సందేహంలేదు.కానీ ఈ ప్లింత్‌ఏరియా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసిన స్థలంలో సరైన రక్షణకవచాలు ఏర్పాటు చేయడం లేదు. నిర్వహణ లోపంతో భూమిపైపిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

# వ్యవసాయరంగ పరిరక్షణ ఆవశ్యకం

గౌని ఐలయ్య

మనది వ్యవసాయక దేశం. నేటికీ దేశ జనాభాలో సగం మందికి పైగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి బతుకుతున్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచినా వ్యవసాయరంగం ఇంకా దీనస్థితిలోనే కొట్టుమిట్టాడుతున్నది. మన దేశం ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామిగా చేరినప్పటి నుంచి రైతాంగం, వ్యవసాయ రంగం పరిస్థితి మరింత వేగంగా క్షీణించడం ప్రారంభమైంది. 2022 నాటికల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ సిఫారసుల ప్రకారం వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర ఇస్తామని నమ్మబలికిన కేంద్ర పాలనలో వ్యవసాయ రంగం అంపశయ్య పైకి చేరి, రైతు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గెలిచే వరకు మద్దతు ధర గురించి ఊదరగొట్టి తర్వాత తాము కనీస మద్దతు ధర ఇవ్వలేమని సుప్రీంకోర్టుకు ఎన్డీఏ ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించడం ద్వారా తమ రైతు వ్యతిరేకవిధానాన్నిబయట పెట్టుకొన్నది. 2014లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్పొరేట్లకు పెద్దపీట వేస్తూ రైతాంగాన్ని వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది. గత పదేళ్లలో కార్పొరేట్ శక్తులకు 16లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేయటమేకాక వారికి ఏటా లక్షన్నర కోట్ల పన్ను రాయితీలు ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా రైతుల కున్న 5లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయటానికి మాత్రం చేతులు రావటంలేదు. రైతులకు ఇచ్చే రాయితీలలో భారీ కోతలు విధిస్తూ వారి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టే విధంగా ఎన్డీఏ ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయి. ఇప్పటికీ 52 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయి ఉన్నాయని, వారి నెత్తిపై సగటున 74121 రూపాయల అప్పు ఉందని అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పాశ్చాత్య దేశాలలో 25శాతం నుండి 60శాతం వరకు రైతులకు సబ్సిడీలు ఇస్తుంటే మనదేశంలో అవి నాలుగు శాతానికి మించడంలేదు. పైగా ప్రభుత్వానికి ఎదురు సబ్సిడీలు ఇస్తున్న దేశాల్లో మనదే అగ్రస్థానం. పంటలకు మద్దతు ధర లభించకపోవడం వల్ల ఏటామూడు లక్షల కోట్ల రూపాయలకు పైగా రైతులు నష్టపోతున్నారు. మార్కెట్‌లో పంటల ధరలు గిట్టుబాటుగాక పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక అప్పుల సుడిగుండంలో చిక్కుకుంటున్న రైతు కుటుంబాల్లో ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నది. 2013 నుండి 2022 వరకు గత పదేళ్లలో లక్షా ఇరవై వేల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారంటే రైతాంగం దయనీయ పరిస్థితి ఏవిధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. కేంద్రప్రభుత్వం చెప్పే మంచి రోజులు(అచ్చే దిన్) కార్పొరేట్లకు తప్ప వ్యవసాయదారులకు రాలేదు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా ఉన్న భూములను ఊడగొట్టి, వ్యవసాయ పంటలపై కార్పొరేట్ శక్తులకు అధికారాన్ని కట్టబెట్టే విధంగా మూడు వ్యవసాయ చట్టాలను కేంద్రప్రభుత్వం తీసుకువచ్చింది. ఇవి వ్యవసాయ రంగానికి, రైతాంగానికి ఉరితాళ్ల వంటివి. ఈ నల్లచట్టాలకు వ్యతిరేకంగా 13నెలల పాటు ఢిల్లీ కేంద్రంగా రైతాంగం వీరోచిత పోరాటం నిర్వహించింది. ఫలితంగా తాత్కాలికంగా వెనక్కి తగ్గిన ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టబద్ధత అవకాశాల



పరిశీలన కోసం ఉద్యమ నాయకత్వానికి రాతపూర్వక హామీ ఇచ్చింది. మూడుసంవత్సరాలు దాటిన దీనిపై ఎలాంటిపురోగతి లేకపోగా తిరిగి దొడ్డిదారిన ఆ నల్లచట్టాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. దానిలో భాగంగానే కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నది. అటవీ సంరక్షణ నియమాల పేరుతో 2006 అటవీ హక్కుల చట్టానికి పాతరేయటానికి పూనుకున్నది.గిరిజన చట్టాలను రాజ్యాంగ రక్షణలను ఖాతరు చేయకుండా అటవీ భూములను, ఖనిజాలను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసమే ఎన్డీఏ ప్రభుత్వం ఈబిల్లుని తీసుకొచ్చింది. అటవీ సంరక్షణ నియమాల బిల్లు ఆమోదంపొందితే అడవులకు, అడవుల్లో నివసించే జన సమూహాలహక్కులకు ముప్పు ఏర్పడుతుందని పార్లమెంట్ సభ్యులకు కాన్స్టిట్యూషనల్ కండక్ట్ గ్రూపు తరపున 155 మంది మాజీ ఐఎఎస్ అధికారుల సంతకాలతో లేఖరాశారు.అయినాకేంద్రప్రభుత్వం వెనక్కి తగ్గకుండా ఆ బిల్లును ఆమోదింపచేసుకుంది. మరో వైపు విద్యుత్ బిల్లు 2020ని ఆమోదానికి సిద్ధంచేసుకుంది. ఇది వ్యవసాయ రంగంపై పెనుభారం మోపే బిల్లు. రైతు రుణ విముక్తి చట్టం, వ్యవసాయ పంటల కనీసం మద్దతు ధర చట్టం చేయాలని రైతాంగం చేస్తున్న ఆందోళనలను ప్రభుత్వం ఖాతరు చేయడంలేదు. ఎన్డీఏ ప్రభుత్వం వ్యవసాయ రంగునుండి రైతాంగాన్ని వెళ్లగొట్టి దానిని కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలను చేపడుతున్నది. అందులో భాగంగానే ఒక్కొక్కటిగా రైతు వ్యతిరేక విధానాలను, చట్టాలను తీసుకొస్తున్నది. ఇప్పటికే వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు ఏటేటా తగ్గిపోతూ ప్రైవేటుపెట్టుబడుల వాటా పెరిగిపోతున్నది. వ్యవసాయ పంటల సేకరణ బాధ్యత తమది కాదన్నట్టుగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని దివాలా తీయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే బాటలో నడుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం రైతాంగం నుండి బలవంతపు భూసేకరణ పూనుకుంటున్న క్రమంలో జరిగిందే లగచర్ల ఘటన. కేంద్రం తీసుకొచ్చిన ఇథనాల్ విధానాన్ని తెలంగాణలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఉత్సాహంగా అమలు జరుపుతున్నది. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ రైతాంగం జరిపిన సంఘటిత పోరాటంతో అక్కడ వెనక్కి తగ్గినప్పటికీ రాష్ట్రంలో మిగతా 29 ఇథనాల్ కంపెనీల విషయంలో వెనక్కి రావటానికి సిద్ధంగా లేదు. 2022-23 సీఏసీపీ నివేదిక పంటల సేకరణద్వారా దేశంలో18.5శాతం రైతులకు మాత్రమే మేలుజరిగిందని తెలిపింది. అంటే 85 శాతం మంది రైతులకు ప్రభుత్వం నామమాత్రంగా ప్రకటించిన మద్దతు ధరకూడా అందలేదని అర్థమవుతుంది.ఇప్పటికే విత్తనాలు,ఎరువులు,పురుగు మందులన్నీ కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి వెళ్లాయి. మార్కెట్ రంగాన్ని కూడాకార్పొరేట్ శక్తులే శాసిస్తున్నాయి. రైతాంగం పెట్టుబడికి అవసరమైన పంట రుణాలను బ్యాంకుల అందించే స్థితిలేదు. ఫలితంగా ప్రైవేటు వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అధికవడ్డీలకు పంటరుణాలు తెచ్చుకుంటున్న పరిస్థితిఉంది. అనేక వ్యయ ప్రయాసలకోర్చి పండించిన పంటలకుమార్కెట్‌లో మద్దతుధర లభించటంలేదు. దేశానికి అన్నంపెట్టే రైతన్నలపై మొదటి నుండి పాలకులు నిరక్ష్యవైఖరినే ప్రదర్శిస్తున్నారు. ప్రయివేటు వ్యాపారుల దోపిడీ, మార్కెట్ మాయాజాలంలో చిక్కుకొని విలవిలలాడుతున్న రైతాంగం పరిస్థితి గతపదేళ్ల ఎన్డీఏ పాలనలో కోలుకోలేని విధంగాదెబ్బతిన్నది. వ్యవసాయ రంగంలో పనిచేసే వారంతా రైతులే.కౌలు రైతులు,మహిళా రైతులు, వ్యవసాయ కూలీల పరిస్థితి మరింత దారుణంగా వుంది. రైతును వ్యవసాయరంగాన్ని రక్షించుకోలేకపోతే దేశంలో ఆహార కొరత ఏర్పడే ప్రమాదం పొంచి వుంది.ఇప్పటికైనా రైతులు,రైతు సంఘాలు మేల్కొనాలి. •


మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గర్భిణులకు రూ.21వేల ఆర్థిక సాయం




## మొదటి బిడ్డకు ఐదువేలు, రెండో బిడ్డకు ఆరువేలు

### ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ పార్టీలు కురిపిస్తున్న తాయిలాలు లెక్కకుమించి ఉన్నాయి. ఫిబ్రవరి ఐదో తేదీ జరిగే పోలింగ్ కోసం బిజెపి తన మేనిఫెస్టోను విడుదల చేసింది. మహిళలే లక్ష్యంగా ఈసారి అన్ని పార్టీలు మేనిఫెస్టోలు విడుదల చేస్తున్నాయి. ఇపుడు బిజెపి కూడా అదే బాటులోకి వెళ్లింది. గర్భిణీలకు ఒక్కసారి రూ.21 వేల రూపాయలు ఆర్థికసాయం అందుతుందని, ఆరు పౌష్టికాహార కిట్లు కూడా గర్భిణీలకు అందిస్తామని హామీలు ఇచ్చింది. అలాగే మొదటి బిడ్డకు ఐదువేలు, రెండో బిడ్డకు ఆరువేలు చొప్పున అందచేస్తామని ప్రకటించింది. మహిళా సమృద్ధియోజన కింద మహిలలకు నెలకు రూ.2500 ఇస్తామని బిజెపి ప్రకటించింది. నెలకు మహిళలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్న ఆప్ విఫలం అయిందని బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా విమర్శించారు. పంజాబ్‌లోకానీ ఢిల్లీలో కానీ ఆప్ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేకపోయాయయన్నారు. ప్రభుత్వం ఎల్పీజీ సిలిండర్లకు ఐదు వందల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని బిజెపి అధ్యక్షుడు ప్రకటించారు. దీపావళి, హోలీకి రెండుసిలిండర్లు అదనంగా ఇస్తామని ప్రకటించారు. బిజెపి అదికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యపథకం ప్రకటిస్తామని మొదటి కేబినెట్‌సమావేశంలోనే ఆమోదిస్తామని అన్నారు. ఆప్ ప్రభుత్వం కేంద్ర స్కీంను మొదటినుంచి వ్యతిరేకిస్తూ వచ్చిందని, ఇపుడు బజెపి అధికారంలోకి రాగానే ఆస్కీం అమలుకు తెస్తామన్నారు. అయితే ఆప్‌సర్కారు మాత్రం ఆయుష్మాన్‌కంటే మంచి పథకాలు మేం అమలుచేస్తున్నామని కేంద్రపథకాన్ని తిరస్కరించింది. అలాగే బిజెపి ఇపుడు తన మేనిఫెస్టోలో అదనపు హెల్త్‌కవర్ సీనియర్ సిటజన్లకు ఐదు లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. మొత్తంగా హెల్త్‌కవరేజి పదిలక్షలకు పెరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్లకు పింఛన్ రెండువేల నుంచి 2500 వరకూ ఇస్తామని, 60 నుంచి 70 ఏళ్లవారికి ఈపథకం అమలుచేస్తామని, 70 ఏళ్లకుపైబడిన వారికి మూడువేలు ఇస్తామని, దివ్యాంగులు, వితంతువులకు సాయం కూడా మూడువేలకు పెంచినట్లు తెలిపారు. అటల్ కేంటీన్లను ఏర్పాటు చేస్తామని, ప్రతి మురికివాడలో కూడా కేవలం ఐదురూపాయలకే పూర్తి భోజనం అందేటట్లు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యమంత్రి కూడా అయిన జెపి నడ్డా ఆప్ మొహల్లా క్లినిక్‌లను విమర్శించారు. అవినీతికి కేంద్రాలుగా మారాయని, రూ.300 కోట్లమేర అవినీతి జరిగిందన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే అన్ని ఆరోపణలను దర్యాప్తు చేస్తామని, ఎవరి ప్రమేయం ఉన్నా వారిని జైళ్లకు పంపించక తప్పదని అన్నారు.



## పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్‌కు 14 యేళ్ల జైలు శిక్ష

### ఆయన భార్య బుష్రా బీబీకి కూడా ఏడేళ్ల జైలు, జరిమానా

**ఇస్లామాబాద్, జనవరి 17:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన సతీమణి బుష్రా బీబీ దోషులుగా తేలారు. ఆయనకు 14 యేళ్ల జైలుశిక్ష పడగా, ఆమెకు ఏడేళ్ల జైలు శిక్షను విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అడియాలా జైలులో కట్టుదిట్టమైన భద్రత నడుమ న్యాయమూర్తి తుదితీర్పు చదివి వినిపించారు. ఇమ్రాన్, బుష్రాలకు 10 లక్షలు, 5 లక్షల పాకిస్థానీ రుపాయల జరిమానా విధించారు.
ఇమ్రాన్ దంపతులతోపాటు మరో ఆరుగురిపైనా నేషనల్ అకౌంటబులిటీ బ్యూరో (ఎన్‌ఎబి) 2023లో ఈ కేసు నమోదు చేసింది. లండన్‌లో ఉంటున్న పాక్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ పాక్‌కు పంపగా ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని ఆరోపణ. దీన్ని అల్‌ఖాదిర్ ట్రస్టు కేసుగా వ్యవహరిస్తున్నారు. ఇమ్రాన్ ప్రధానిగా ఉన్నప్పుడు బ్రిటన్ నుంచి అందిన ఆ 19కోట్ల పౌండ్లను జాతీయ ఖజానాలో జమచేయకుండా, సుప్రీంకోర్టు గతంలో రియాజ్ హుసేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదులో నుంచి కట్టడానికి అనుమతించారని అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతుల ట్రస్టు నెలకొల్పదలచిన అల్‌ఖాదిర్ విశ్వ విద్యాలయానికి హుసేన్ 57ఎకరాలను బహు మానంగా ఇచ్చినట్లు చెబుతున్నారు. ఆగస్టు 2023 నుంచి ఇమ్రాన్‌ఖాన్ జైలు జీవితం గడుపుతున్నారు. ఆయనపై సుమారు 200కుపైగా కేసులు నమోదయ్యాయి. అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని, తనను అధికారానికి దూరంగా ఉంచేందుకు చేస్తోన్న కుట్ర అని మాజీ ప్రధాని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల తనపై ఉన్న జైలు శిక్ష సస్పెండ్ కావడంతో బుష్రాబీబీ ప్రస్తుతం బయటే ఉన్నారు. అయితే తాజా తీర్పు సందర్భంగా ఆమెకోర్టుకు వచ్చినట్లు తెలుస్తోంది.

# ఇవి రంగంలో పెట్టుబడుల హబ్‌గా భారత్

## భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 17:** దేశంలో విద్యుత్‌మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్‌టాటా, ఒసాము సుజుకీ వంటివారు భారత్ ఆటోరంగం వృద్ధికి ఎంతో సహకారం అందించారని ప్రధానిమోడీ అన్నారు. మధ్యతరగతి ప్రజల కలలను సాకారంచేసేందుకు వీరి కృషి ఎంతో అమూల్యమైనదని అన్నారు. మొబిలిటి రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలనుకుంటున్న ప్రతి ఇన్వెస్టరుకు భారత్ అత్యుత్తమ పెట్టుబడుల హబ్‌గా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. భారత్‌మ ఒబిలిటీ ఎక్స్‌పో 2025ను ప్రారంబించి అనంతరం మాట్లాడిన మోడీ గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారత్ దృష్టిసారిస్తోందన్నారు. మేకిన్ ఇండియా కార్యాచరణ మన దేశంలో ఆటోపరిశ్రమ అభివృద్ధికి కీలకంగా నిలిచిందని అన్నారు. ఈ దశాబ్దం చివరినాటికి విద్యుత్ వాహనాల అమ్మకాలు ఎనిమిదిరెట్లుపెరుగుతాయని అన్నారు. ఐదేళ్లక్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8వేలకోట్లకుపైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని అన్నారు. దీనితో 16 లక్షలకుపైగా విద్యుత్ బస్సులు ఏర్పాటుచేసామన్నారు. ఢిల్లీలోనే 1200 కంటే ఎక్కువ విద్యుత్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారత దేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలుచేయడానికి ఆసక్తి చూపించకపోయేవారని ప్రధాని అన్నారు. ప్రస్తుతం ఆపరిస్థితి మారుతుండటంతో కార్లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. ఏడాదికి సుమారు 2.5 కోట్ల కార్లు అమ్ముతున్నారని గుర్తుచేసారు. పెరుగుతున్న మధ్యతరగతి వేగవంతమైన పట్టణీకరణ సరసమైన వాహనాలు భారత దేశంలో ఆటోరంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని అన్నారు. సుమారు 25 కోట్లమందిప్రజలు పేదరికం నునంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధానిమోడీ చెప్పారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసామన్నారు. న్యూఢిల్లీలోని భారత్‌మండప్‌లో ప్రారంబం అయిన భారత్‌మొబిలిటి ఎక్స్‌పో 22 వరకూ జరుగుతుంది. యశోభూమి, గ్రేటం ̄నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్ వేదికల్లో ఎక్స్‌పో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు,

## క్రిప్టో కరెన్సీకి జాతీయస్థాయి ప్రాధాన్యం

### డొనాల్డ్ ట్రంప్ యోచన!



**వాషింగ్టన్, జనవరి 17:** అమెరికా తదుపరి అధ్యక్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించడంతో క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ జోరుమీదుంది. క్రిప్టో కరెన్సీకి అనుకూలంగా ట్రంప్ సర్కారు నిర్ణయాలు ఉండొచ్చన్న అంచనాలతో దీని విలువ రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఈ క్రమంలో అమెరికా జాతీయ ప్రాధాన్యత అంశంగా క్రిప్టో కరెన్సీని మార్చే దిశగా ట్రంప్ ఉత్తర్వులు ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 20న అమెరికా అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత క్రిప్టోపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని బ్లూమ్‌బర్గ్ కథనం పేర్కొంది. అలాగే క్రిప్టో రంగానికి సంబంధించిన విధివిధానాల నిమిత్తం క్రిప్టో కరెన్సీ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.
అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి, రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌నకు క్రిప్టో పరిశ్రమ నుంచి భారీ మద్దతు లభించింది. ఆయన పదవీస్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఆ సంస్థల నుంచి నిధులు అందాయి. అలాగే కొత్త ప్రభుత్వంతో సంబంధాలను చాటుకునేలా వాషింగ్టన్‌లో 'ఇనాగరల్ క్రిప్టోబాల్' పేరిట శుక్రవారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి.
ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో క్రిప్టో రంగం తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంది. అయితే ట్రంప్ తీసుకువస్తారని భావిస్తోన్న ఉత్తర్వుల్లో అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు డిజిటల్ ఆస్తులకు సంబంధించిన తన విధానాలను సమీక్షించుకునేలా ఆదేశాలు ఉండొచ్చని ఆ కథనం పేర్కొంది.
అలాగే ఆ సంస్థలపై కొన సాగుతోన్న వ్యాజ్యాలను నిలిపివేయడంపైనా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఈ చర్యలు గనక అమలైతే ట్రంప్ హయాంలో క్రిప్టో రంగం దూసుకెళ్లనుందని అంచనాలు వ్యక్తమవుతు న్నాయి. ఇదిలా ఉంటే ట్రంప్ సన్నిహితుడు, ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ క్రిప్టో కరెన్సీకి మస్క్ మద్దతు ఇస్తుంటారన్న సంగతి తెలిసిందే.



## మెట్రోలో విద్యార్థులకు 50% రాయితీ ఉచితంగా బస్సు ప్రయాణం

### ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ కొత్త హామీలు

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీలో మూడోసారి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందరు స్కూలు, కళాశాల పిల్లలకు ఉచితబస్సు ప్రయాణం అందిస్తామని ఆప్ నేత మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఎన్నికల గడువు సమీపించేకొద్దీ రాజకీయ పార్టీలు తమతమ హామీలను పెంచుకుంటూ పోతున్నాయి. మెట్రో రైళ్లలో విద్యార్థులకు 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. ఢిల్లీప్రభుత్వంలో కేంద్రం ఇందుకు సంబంధించి సహకరిస్తే అందుకయ్యే వ్యయం 50శాతం భరిస్తామని వెల్లడించారు. ఈప్రకటనకు ముందే కేజ్రీవాల ̄ప్రధానిమోడీకి లేఖరాసి 50శాతం రాయితీ కల్పించాలని కోరారు. దేశ రాజధానిలో ప్రధాన రవాణా మార్గం విద్యార్థులకు మెట్రోరైల్ అని ఆదిశగా కేంద్రం ముందుకురావాలని కోరారు. ఆర్థికభారం కాకుండా ఉండేందుకు ఆర్థిక వ్యయంకారణంగా వారి చదువులు నిలిచిపోకుండా ఉండేందుకు కేంద్రం మెట్రోరైళ్లలో 50శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. దేశాభివృద్ధికి విద్యకూడా కీలకమేనని, ఎంతో మంది అట్టడుగు వర్గాలపిల్లలు చదువుకోలేకపోతున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఇప్పటికే డజనుకుపైగా సంక్షేమ హామీలను ఢిల్లీప్రజల కోసం గుప్పించారు. ఢిల్లీలో ఎక్కువ మంది విద్యార్థులే ఉంటారని, మొదటిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థులను పరిగణనలోనికి తీసుకుని వారికి రాయితీ కల్పించాలనికోరారు. ఢిల్లీకి జీవనాడి మెట్రోరైల్ అని అన్నారు. ఇందుకోసం ఫిఫ్టీ ఫిఫ్టీ చొప్పున కేంద్ర రాష్ట్రాలుభరించాలని సూచించారు. ఢిల్లీప్రభుత్వం అందుకు సిదమేనని అన్నారు. ఈ రాయితీని కేంద్రరాష్ట్రాలు చెరిసగం పంచుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యాచరణ కేవలం ప్రజాసంక్షేమం దృష్టిలో ఉంచుకుని మాత్రమేనని, రాజకీయకోణంలో కాదని ఆయన అన్నారు. ప్రధాని ఈ సూచనకు అంగీకరిస్తారన్న నమ్మకం ఉందని, యువత, విద్యార్థులపట్ల ప్రధానికి కూడా ఆపేక్ష ఉందన్నారు. ఎన్నికల తర్వాత మేం విద్యార్థులకు ఉచిత బస్ ప్రయాణం ఆమోదిస్తామని, మెట్రో విద్యార్థులకు 50శాతం రాయితీని ఇస్తామన్నారు.
మేం విద్యార్థులకు 50శాతం రాయితీ కోరుతున్నామని, బిజెపి ఈ అంశాన్ని తన మేనిఫెస్టోలో ఉంచాలని బిజెపి అంగీ రించకపోతే మొదటిసారి ఓటు హక్కు పొందిన విద్యార్థులు వారికి ఎందుకు ఓటువేయాలని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

# నాసిరకం రోడ్లు నిర్మిస్తే జైళ్లకే..

## కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ



**న్యూఢిల్లీ, జనవరి 17:** నాసిరకం రోడ్డు నిర్మాణాలను నాన్‌బెయిలబుల్ నేరంగా పరిగణించాలని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ పేర్కొన్నారు. ఇంజనీర్లను రోడ్డుప్రమాదాలకు బాధ్యులను చేసి జైలుకు పంపించాలని రవాణామంత్రి అభిప్రాయం వ్యక్తంచేసారు. సిఐఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల్లో భారత్‌ప్రపంచంలోనే ఫస్ట్‌లో ఉందని రోడ్డుప్రమాద మరణాలను 2030 కల్లా సగానికి తగ్గించాలని తాము లక్ష్యంగా నిర్దేశించామన్నారు. 2023లో దేశంలో ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే 1.72 లక్షలమంది చనిపోయారన్నారు. వీరిలో 1.14 లక్షలమంది 18 నుంచి 45 ఏళ్లవయసువారు కాగా చిన్నారులు పదివేలమంది ఉన్నారన్నారు. హెల్మెట్‌ధరించని కారణంగా 55 వేలమంది చనిపోగా సీటు బెల్టు పెట్టుకోకపోవడంవల్ల 30వేలమందిమృత్యువాత పడ్డారన్నారు. హైవేలపై ప్రమాదకర ప్రాంతాలను మెరుగుపరిచేందుకు రూ.40వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు మంత్రి గడ్కరీ అన్నారు. తీవ్రంగా ఉన్న డ్రైవర్లకొరతను పరిష్కరించేందుకు డ్రైవర్ల శిక్షణ ఫిట్‌నెస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కేంద్రమంత్రి సిఐఐ ప్రతినిధులను కోరారు. డ్రైవర్లు డ్యూటీలో అలసట, నిద్రలేమితో ఉన్నట్లయితే గుర్తించేందుకు ట్రక్కుల్లో ప్రత్యేక డివైస్‌లను అమర్చాలని నిర్ణయించామన్నారు. చాలా దేశాల్లో డ్రైవర్లు8 గంటలు దాటితే పనిచేయరని, మనవద్ద మాత్రం 15 గంటలు, 18 గంటలు దాటినా నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటారన్నారు. రహదారి భద్రతకోసం ఈ సమస్యలను మనం గుర్తించాలని, 5-11 తరగతుల విద్యార్థులకు రోడ్డుభద్రతకు రాయబారులుగా తీర్చిదిద్దాలని కేంద్రమంత్రి అన్నారు. రోడ్డు రవాణా హైవేల కార్యదర్శి వి.ఉమాశంకర్ మాట్లాడుతూ రహదారి భద్రత కార్యాచరణ ప్రజా ఉద్యమంగా మారాలని అభిప్రాయపడ్డారు.



## ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున పోరాడిన 12మంది భారతీయులు మృతి, మరో 16 మంది అదృశ్యం

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున పోరాడిన భారతీయుల్లో 12 మంది మరణించారు. మరో 16 మంది ఆచూకీ తెలియడం లేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని నిర్ధారించింది. యుద్ధంలో మరణించిన భారతీయుల మృతదేహాలను, గాయపడిన వారిని దేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన కేరళకు చెందిన బినిల్‌బాబు మరణించాడు. గాయపడిన మరో భారతీయుడు జైన్ టికె, మాస్కోలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, తాజా మరణాల నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతున్న భారతీయులపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 126మంది భారత పౌరులు రష్యా సైన్యంలో పనిచేశారని తెలిపారు. 96 మందిని రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేయడంతో వారు దేశానికి తిరిగివచ్చినట్లు చెప్పారు. మరోవైపు రష్యా సైన్యంలో చేరిన వారిలో 12 మంది భారతీయపౌరులు మరణించారని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఆర్మీలో 18 మంది భారతీయులు మిగిలిఉన్నట్లు తెలిపారు. అయితే వీరిలో 16 మంది ఆచూకీ తెలియడం లేదని అన్నారు. వారు తప్పిపోయినట్లుగా రష్యా పేర్కొన్నదని వివరించారు. మిగిలిన భారతీయులను రష్యా ఆర్మీనుంచి డిశ్చార్జ్ చేసి త్వరగా స్వదేశానికి పంపాలని ఆ దేశాన్ని భారత్ కోరిందన్నారు.

# మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంటే మీరేంచేస్తున్నట్లు?

## తమిళనాడు గవర్నర్ వైఖరిపై సుప్రీం తీవ్ర స్వరం

**న్యూఢిల్లీ, జనవరి 17:** తమిళనాడు గవర్నర్, సీఎం స్టాలిన్ ప్రభుత్వానికి మధ్య సుదీర్ఘకాలంగా



నలుగుతున్న వివాదాలను వెంటనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు హెచ్చరించింది. అధికారంలో ఉన్న డిఎంకెకు గవర్నర్ ఆర్ఎన్‌రవి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్న చందంగా వివాదాలు పెరిగాయి. జస్టిస్ ఎస్బీ పార్ధీవాలా అధ్యక్షతన ఉన్న బెంచ్ పిటిషన్లను విచారణకు స్వీకరించి అనేక పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించాలని, అలాగే వైస్‌ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన బిల్లులు వెంటనే క్లియర్‌చేయాలని, వచ్చే వాయిదా తేదీనాటికి పరిష్కారం అయితే మంచిదేనని లేనిపక్షంలో మేమే పరిష్కరిస్తామని హెచ్చరించారు. యూనివర్సిటీలకు గౌరవ కులపతి హోదాలో ఉపకులపతులను తానే నియమించాలన్న పట్టుదలతో గవర్నర్ ఉన్నారు. తమిళనాడుప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఈ వర్సిటీలకు వైస్‌ఛాన్సలర్ల నియామకాలల్లో గవర్నర్‌కే తుది అధికారాలుంటాయని ఆర్‌ఎన్ రవి స్పష్టం చేస్తూ వీరి నియామకాలకోసం ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేసారు. మద్రాస్ యూనివర్సిటీ, భారతిహార్ యూనివర్సిటీ, తమిళనాడు టీచర్ ట్రైనింగ్ యూనివర్సిటీలకకు వైస్‌ఛాన్సలర్ల నియామకాలకోసం ఒక కమిటీని ప్రకటించారు. అయితే ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం దీనిపై గత ఏడాది సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రప్రభుత్వం ఈచర్య అక్రమమని కమిటీని మళ్లీ నియమించింది. యుజిసి సభ్యులను తొలగించింది. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోనడిచే యుజిసి సభ్యులను మినహాయించి కమిటీని ఏర్పాటు చేసింది. అయితే గవర్నర్ తర్వాత తాను నియమించిన సెర్చికమిటీలను ఉపసంహరించారు. అంతకుముందు డిఎంకె సుప్రీంకోర్టును ఆశ్రయించి గవర్నర్ అన్ని బిల్లులను క్లియర్ చేసేటట్లు ఆదేశాలు ఇవ్వాలని కోరింది. వాటిలో రెండు గతంలో ఎఐఎడిఎంకె ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులు కూడా ఉన్నాయని తెలిపింది. బిజెపి నియమించిన ఆర్‌ఎన్‌రవి కావాలనే ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని, ఎన్నికయిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకనచేసేందుకు గవర్నర్లను బిజెపి పాచికలుగా వాడుకుంటున్నదని ఆరోపించింది. గతంలో నవంబరు 2023లో కోర్టు ఈ ఆరోపణలను తీవ్రంగాపరిగణించింది. 2020 నుంచి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, మూడేళ్లుగా మీరేంచేస్తున్నట్లు అని ప్రశ్నించింది. పదిబిల్లులను ఆర్‌ఎన్‌రవి వెనక్కిపంపించారని, అవే బిల్లులపై ఇపుడు విచారణజరుగుతోందని ఈ తరహా బిల్లులే ఇపుడు పంజాబ్, కేరళ రాష్ట్రాల్లో కూడా పెండింగ్‌లో ఉన్నాయని అవికూడా విచారణకు వచ్చాయని గుర్తుచేసారు. అసెంబ్లీకి పంపించకుండా గవర్నర్ ఏ బిల్లును అయినా తన సమ్మతి తెలపకుండా పెండింగ్‌లో ఉంచవచ్చా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 200వ అధికరణం ప్రకారంమూడు ఆప్షన్లు ఉంటాయని, గవర్నర్‌కు వచ్చిన బిల్లులు క్లియర్‌చేయడం, లేదా పక్కనపెట్టడం, లేదంటే రాష్ట్రపతికి పంపించడం మూడు అంశాలు కీలకంగా ఉంటాయన్నారు. గవర్నర్ తరపున హాజరయిన సొలిసిటర్‌జనరల్ తుషార్‌రవి మాట్లాడుతూ గవర్నర్ అంటే టెక్నికల్ సూపర్‌వైజర్‌కాదని బిల్లులు పాస్ చేయడంలో కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు.

# హెచ్‌వన్‌బి ఉద్యోగుల వేతనాలు భారీగా పెంచాలి

## సెనేటర్ బెర్నీ శాండర్స్ ప్రతిపాదన

**వాషింగ్టన్, జనవరి 17:** మంచి వేతనాలు అందుకునే అమెరికన్ ఉద్యోగులను తొలగించేందుకే హెచ్‌వన్‌బి ఉపయోగపడుతోందని అమెరికన్ సెనేటర్ బెర్నీ శాండర్స్ ఆరోపించారు. వారి స్థానంలో తక్కువ వేతనాలకే వచ్చే విదేశీ కార్మికులను అధిక సంఖ్యలో కంపెనీలు నియమించుకుంటున్నాయని తెలిపారు. హెచ్‌వన్‌బి వీసాలకు అవకాశం కల్పిస్తున్న లాకెన్ రిలే చట్టాన్ని సవరించాలని కోరుతూ చట్టసభలో ఒక ప్రతిపాదనను శాండర్స్ ప్రవేశపెట్టారు. హెచ్‌వన్‌బి వీసాల కోసం కంపెనీలు చెల్లించాల్సిన రుసుములను రెట్టింపు చేయాలన్నారు. తద్వారా లభించే ఆదాయంతో 20 వేలమంది అమెరికన్ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వవచ్చని తెలిపారు. హెచ్‌వన్‌బి కార్మికులకు కంపెనీలు చెల్లించే వేతనాలను కూడా భారీగా పెంచాలని డిమాండ్ చేసారు. తక్కువ వేతనాలకు వచ్చే విదేశీ కార్మికులను నియమించుకోవడం ద్వారా కార్పొరేట్ సంస్థలు భారీ మొత్తంలో డబ్బును మిగుల్చుకుంటున్నాయని విమర్శించారు. హెచ్‌వన్‌బి వీసాలను సమర్థిస్తున్న టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భారతీయ అమెరికన్ పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలపైనా శాండర్స్ తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు.






## ఆగిఉన్న బస్సును ఢీకొన్న మినీ వ్యాన్ 9మంది దుర్మరణం

**ముంబయి, జనవరి 17:** ఆగి ఉన్న బస్సును మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఆ వాహనంలోని 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహారాష్ట్రలోని పూణె జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం పదిగంటల సమయంలో పూణె, నాసిక్ హైవేపై నారాయణగావ్ వైపు వెళుతున్న మినీ వ్యాన్‌ను టెంపో ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్ అదుపు తప్పింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఖాళీ బస్సును అది బలంగా ఢీకొట్టింది. కాగా, ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మినీ వ్యాన్‌లో ప్రయాణించిన 9 మంది ఈ ప్రమాదంలో మరణించినట్లు తెలిపారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# యేడాది తరువాత అంతరాలయ దర్శనం టిక్కెట్టు రూ.500లు ఖరారు



**శ్రీకాళహస్తి,జనవరి 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో అంతరాలయ దర్శనానికి టిక్కెట్లు ఖరారు చేస్తూ 2024 జనవరి 17న దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు అందాయి. అయితే ఇఓల బదిలీలతో ఈ ఉత్తర్వులు అమలు జరగలేదు. కొంత కాలం ఇక్కడ పరిపాలించిన ఇన్‌చార్జి ఇఓ ఉన్నతాధికారిగా సమీక్ష జరిపి ఈ ఉత్తర్వులు ఎందుకు అమలు జరగలేదు. అంటూ ప్రశ్నించారు.దాంతో ప్రస్తుత ఇఓ శుక్రవారం నుంచి అంతరాలయ దర్శ నాల టిక్కెట్లును ప్రయోగాత్మకంగా అమలు చేసారు. అయితే అధికారుల అంచనాలకు మించి శుక్రవారం 250టిక్కెట్లు అమ్ముడు పోయినట్లు దేవస్థానం ప్రకటించింది.ఇందులో సాధ్యా సాధ్యాలను సమగ్రంగా పరిశీలించాలని ఇఓ బాపిరెడ్డి తన సిబ్బందికి సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు అంతరాలయ దర్శనాలకు సంబంధించి దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలను శుక్రవారం నుంచి అమలు చేసారు.గతంలో నలుగురు ఇఓలు మారారు. అయితే ఎందుకో ఈ ఆదేశాలను ఆమలు చేయలేదు.కానీ ప్రస్తుత ఇఓ టి.బాపిరెడ్డి అమలుకు ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మరో అడుగు ముందుకేసి రూ.5వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తులకు కూడా అంతరాలయ దర్శనానికి అనుమతించారు.దాంతో భక్తుల్లో మంచి స్పందన వచ్చింది.అయితే గతంలో ప్రవేశ పెట్టిన ప్రత్యేక దర్శనం టిక్కెట్లు రూ.200 టిక్కెట్లు అమ్మకాలు తగ్గాయి. రూ.500ల టిక్కెట్లు పెరిగాయి.అయితే నిబంధనల మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి అంతరాలయంలోకి ఒక్కరినే అనుమతించుటకు ఆదేశించారు.దీంతో కొంత వివాదాలుచోటు చేసు కున్నాయి. కొందరు డ్రెస్ కోడ్ చెప్పక పోవటంతో ప్లాంట్లు ధరించి వచ్చి సిబ్బందితో వివాద పడ్డారు.

## దేవాదాయ శాఖ ఆదేశాలు అమలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశ పెట్టె ప్రతి పథకం దళారులకు వరంగా మారుతుంది. ఇక కొత్తగా ప్రవేశ పెట్టిన అంతరాయానికి టిక్కెట్లుతో ప్రవేశం దళారులు లాడ్జిల్లోనే ఒప్పందం చేసుకొని వారి నుంచి సొమ్ములు గుంజుకొని ఒకటి అర టిక్కెట్లు కొనుగోలు చేసి సిబ్బందితో చేతులు కలపి దోచుకోవటానికి అవకాశం అయ్యింది. ఇక శ్రీశైలం,కాణిపాకం గర్భగుడులకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో గర్భగుడికి ఎంతో భేదం ఉంటుంది. ఓ వైపు విఐపిలు అతరాలయంలో ఉండగా టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు వస్తే పరిస్థితి ఏమిటి? అనేది చర్చనీయాంశంగా మారింది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయం పట్టణ నడిబొడ్డులో ఉంది. స్థానికుల వత్తిడి అధికంగా ఉంది. ఇక్కడ ఈ పథకం అమలు కష్టసాధ్యమే.

# పూర్తిగా జారీ అయిన వైకుంఠద్వార దర్శన టోకెన్లు

## - 21నుండి సాధారణ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

## - 20న విఐపి బ్రేక్ దర్శనం రద్దు

**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకోసం ఆఫ్‌లైన్‌లో ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 19వతేదీకి సంబంధించి పూర్తిగా జారీచేశారు. మొత్తం 4.30లక్షల టోకెన్లు జారీఅయ్యాయి.ఇందుకోసం ఏర్పాటుచేసిన తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్‌లోని ప్రత్యేక కౌంటర్లను శుక్రవారం ఉదయం 9గంటలకు మూసివేశారు. ఈ కౌంటర్లన్నీ తిరిగి ఈనెల 21వతేదీ తెల్లవారుజామున తెరచుకోనున్నాయి. శ్రీవారి ఆలయంలో పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు 19వతేదీ ఆదివారం అర్ధరాత్రి వరకు కొనసాగుతాయి. అప్పటి వరకు పూర్తిగా ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన భక్తులకే దర్శనాలు ఉంటాయి. ఇదిలా ఉండగా సాధారణ సర్వదర్శనం 20వతేదీ ఉదయం నుండి యధావిధిగా మొదలవుతాయి. ఎలాంటి టిక్కెట్లు, టోకెన్లు లేని సామాన్యభక్తులు తిరుమలకు చేరుకుంటే వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా రద్దీని బట్టి కంపార్టుమెంట్లలోనికి అనుమతించి ఆ తరువాత ఆలయంలోనికి పంపుతారు. రద్దీలేకుంటే కొన్ని సందర్భాల్లో భక్తులను నేరుగా క్యూలైన్లనుండి ఆలయంలోనికి అనుమతించే అవకాశం ఉంది. 20వతేదీ దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి టోకెన్లు జారీచేయబోరు. సర్వదర్శనం క్యూలైన్‌లో మాత్రమే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాల్సి ఉంటుంది. గత ఎనిమిదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు 5,40,405మంది భక్తులు గురువారం రాత్రివరకు దర్శనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం 6గంటల వరకు 48వేలమంది భక్తులు వైకుంఠద్వారంలో వెంకన్నను దర్శించుకునేలా చూశారు. హుండీ ఆదాయం 27.50కోట్ల రూపాయలు చేకూరింది. తిరుమలకు చేరుకున్న టైమ్‌స్లాట్ భక్తులు, ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు, శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ భక్తులకు అందరికీ మహాలఘులోనే వైకుంఠద్వారం నుండి శ్రీవారిని దర్శించుకునేలా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఓ శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రశాంతంగా భక్తులకు దర్శనాలు చేయించేలా చూస్తున్నారు.

**- 20న బ్రేక్ దర్శనాలు రద్దు:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. ఈనెల 9వతేదీ నుండి 19వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు అమలవుతుండటంతో టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులు ఆలయంలోనికి అనుమతించడంలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆఫ్‌లైన్‌లో 4.30లక్షల సర్వదర్శన టోకెన్లు జారీకూడా పూర్తయ్యింది. 19వతేదీ ఆదివారం అర్ధరాత్రికి వైకుంఠద్వారాలు మూతబడనున్నాయి. ఆ తరువాత సామాన్యభక్తులను యదావిధిగా ఆలయంలోనికి అనుమతించనుండటంతో 20వతేదీ సోమవారం పూర్తిగా సిఫార్సులేఖలపై, శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. కేవలంప్రోటోకాల్ పరిధిలోని విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నారు. ఈ కారణంగా 19వతేదీ ఆదివారం తిరుమలలో బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. ఈ విషయాన్ని టిటిడి ఇఓ శ్యామలరావు మీడియాకు తెలిపారు. 20వతేదీ సోమవారం వేకువజామున 3గంటల నుండి పూర్తిగా సామాన్యభక్తులకే శ్రీవారి దర్శనం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలకు మరీ తక్కువసంఖ్యలోనే స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు జారీ చేస్తారు.

**- 21నుండి ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు:** తిరుమలకు వస్తున్న సామాన్యభక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతిదేవస్థానం సాధారణ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లుతిరుపతిలో జారీచేస్తోంది. ఈ టోకెన్లను ఏరోజుకారోజు దర్శనాలకు సంబంధించి శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్‌లలోని కౌంటర్లలో భక్తులు ఆధార్‌కార్డు ఆధారంగా దర్శన టోకెన్లు అందుకునే వెసలుబాటు ఉంది. ఇప్పుడు 19వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల టైమ్‌స్లాట్ టోకన్లు జారీముగియడంతో 21నుండి యధావిధిగా సాధారణసర్వదర్శనం టోకెన్లు జారీచేసేలా టిటిడి అధికారులు చూస్తారు. సోమవారం నుండి శుక్రవారం వరకు 20వేల టైమ్‌స్లాట్ టోకెన్లు, శని,ఆదివారాల్లో 25వేల టోకెన్లు ఇస్తారు.

# కుష్ఠు వ్యాధి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి

**విజయవాడ.జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జన వరి 20 తేదీ నుండి ఫిబ్రవరి 2 వరకు జరిగే రెండవ సారి లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపైన్ (ఎల్‌సిడిసి)లో ఇంటింటి సర్వే నిర్వ హించాలని ప్రజా ఆరోగ్య. కుటుంబ సంక్షేమం సంచాలకులు డాక్టార్ కె. పద్మావతి తెలిపారు. ఈ కార్యాక్రమంలో అర్బన్ ఏరియా , గిరిజన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆశా మరియు ఎఎన్ ఎం పరీక్షించి అనుమానిత కేసులను దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారికి పరిక్ష నిమిత్తం రెఫెర్ చేయాలన్నారు. శరీరం పై స్పర్శ లేని రంగు మారిన మచ్చలు , కళ్ళు, కాళ్ళు చేతులు అంగ వైకల్యం ఉన్నచో ఆశా మరియు ఎఎన్ ఎం దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫెర్ చేసి వైద్య అధికారి నిర్ధారణ తరువాత ఎండిటీ మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. మొదటి మచ్చ రూపంలో ముం దుగా గుర్తించగలిగితే కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం అవడమే కాకుండా , అంగవైకల్యం రాకుండా అరికట్టవచ్చే విషయాన్ని కర పత్రాల ద్వారా ప్రతి ఇంటికి చేరేలా, అలాగే ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్లను ప్రదర్శించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు.

# కోడుమూరులో ఘోర ప్రమాదం డిసిఎం, కారు ఢీ : ముగ్గురు మృతి

**కోడుమూరు,జనవరి 17, ప్రభాతవార్త :** మళ్లీ .. అక్కడే అదే ... రహదారిలోనే శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడుమూరు పట్టణానికి చెందిన ముగ్గురు చేనేత కార్మికులుగా గుర్తింపు. వీరిలో చేనేత కార్మికుడు కోడుమూరు తెలుగుదేశం పార్టీకి చెందిన 16వ పంచాయతీ వార్డు సభ్యుడు మాదుగుండు సోమశేఖర్ (56), మరో ఇద్దరు చేనేత కార్మికులైనబండా శ్రీను (45),రాజోలి సాయి శ్రీను (38)లు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. మృతులంతా చేనేత వృత్తిపై జీవనం సాగిస్తూ వస్తున్నారు. వీరంతా ఉదయం వారు తయారు చేసిన చేనేత చీరలను విక్రయించడానికి వారికి చెందిన మారుతి ఐ20 ఎపి21బిఎఫ్ 2212 కారులో కర్నూలుకు వెళ్లారు. అక్కడ వారి పనులను ముగించుకొని తిరిగి స్వంత ఊరైన కోడుమూరుకు వస్తుండగా ప్యాలకుర్తి సమీపాన ఎదురుగా వస్తున్న ఎపి21టిఎఫ్ 2541 అనే డిసిఎం లారీ వేగంగా వస్తూ కారును ఢీకొనడంతో కారులో ప్రయాణం చేస్తున్న ముగ్గురు చేనేత కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. వీరంతా మరో ఐదు నిమిషాల్లో ఇంటికి వస్తున్నామని వారి బంధువులకు సెల్ ఫోన్‌లో సమచారం ఇచ్చిన ఆ క్షణంలోనే వారిని మృత్యువు వెంటాడి వారి ప్రాణాలు గాలిలో కలిసి పోయ్యాయి. వారి కోసం ఎదురు చూసిన వారి కుటుంబాలకు ఆ వెంటనే మృత్యువార్త చెవిలో పడడంతో నివ్వర పోయినా మృతుల కుటుంబాలంతా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటన దగ్గర రోడ్డుపై చెల్లాచెదురైన వారిని చూస్తూ గుండెలు పగిలేలా రోదించారు. మృతులంతా మధ్య వయస్సుల్లో వున్న వారంతా రోడ్డు ప్రమాదం వల్ల మృతి చెందడంతో బంధువుల ఆర్తనాదాలు ప్రతి ఒక్కరిని కదిలించి వేశాయి. అలాగే మళ్లీ కోడుమూరు దగ్గరలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారంతా ఇక్కడి వారే అని తెలియడంతో వారిని చూసేందుకు స్థానిక ప్రజలు భారీగా ప్రమాద సంఘటనకు తరలివచ్చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాదుగుండు సోమశేఖర్‌కు భార్య విజయలక్ష్మీ,ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అలాగే బండా శ్రీనుకు భార్య లత,ఇద్దురు కుమారులు,రాజోలీ సాయిశ్రీనుకు భార్య రాని,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటన విషయం తెలిసిన వెంటనే కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ శ్రీనివాసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన వారిని పోస్టు మార్టం నిమ్మిత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెల్పిన నేతలు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చేనేత కుటుంబాలను సాయంత్రం తెలుగుదేశం యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి, కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హార్షవర్ధన్‌రెడ్డి,కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బి.రఘునాథ్‌రెడ్డి,వేంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం మహిళా నాయకురాలు,మాజీ సర్పంచ్ సి.బి లతలు సంతాపం వ్యక్తం చేసి వారిని పరామర్శించారు. ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

# అమిత్‌షా పర్యటనపై వామపక్షాల నిరసన

## రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ పై వ్యాఖ్యలను నిరసిస్తూ అమిత్‌షా పర్యటనను వ్యతిరేకించాలని, ఈనెల 19న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న నిరసనలను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. దీనికి సంబంధించిన ఓ సంయుక్త ప్రకటనను శుక్రవారం వామపక్ష పార్టీల నేతలు విడుదల చేశారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమాన కరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విజయవాడ పర్యటన వ్యతిరేకిస్తూ జనవరి 19న రాష్ట్ర వ్యాపితంగా నిరసనలకు వామపక్ష పార్టీలు పిలుపునిస్తున్నాయన్నారు. అంబేద్కర్‌ను అభిమానించేవారిని ఎగతాళి చేస్తూ, అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్‌గా మారిందనీ, ఆ జపం ఏదో దేవుడిని తలుచుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ అత్యంత అభ్యంతరకరమైన అమిత్ షా వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా కేంద్ర బిజెపి వైఖరిలో మార్పులేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అన్ని తరగతుల, వర్గాల ప్రజానీకం, సామాజిక, ప్రజాసంఘాలు బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని కోరారు. ఈనెల 19న చేపట్టనున్న నిరసనకు ప్రజలు తమ మద్దతునిచ్చి పాల్గొనాలని, జయప్రదం చేయాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ(యంఎల్) న్యూడె మోక్రసీ నాయకులు వై.సాంబ శివరావు, సిపిఐ(యంఎల్) నేత జాస్తి కిషోర్‌బాబు, యంసిపిఐ(యు) నాయకులు కాటం నాగభూషణం, సిపిఐ(యంఎల్) లిబరేషన్ నేత యన్.మూర్తి, ఫార్వర్డ్‌బ్లాక్ లీడర్ పి.వి.సుందరరామరాజు, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నేత జానకి రాములు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో నేటి నుంచి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జనవరి 17,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు నూతన సంవత్సరంలో ఘనంగా జరుపుకున్న సంక్రాంతి పండుగ అనంతరం తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07215ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 5.45గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 6గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లేనెంబర్ 07216ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ ఆదివారం రాత్రి 9గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 7గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. అలాగే విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 08509ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 6.20గంటలకు విశాఖ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 8గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08510ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 10గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 08551ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం 6.20గంటలకు విశాఖ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 6.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది.

చర్లపల్లి నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08552ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి అదేరోజు రాత్రి 10గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

విశాఖపట్నం నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 08549ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18వ తేదీ శనివారం సాయంత్రం 7.45గంటలకు విశాఖ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 7గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. చర్లపల్లి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 08550ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి ఆదివారం అర్ధరాత్రి(సోమవారం తెల్లవారుజామున) 2.15గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.

# రాష్ట్రంలో సంక్రాంతి వేళ భారీగా మద్యం అమ్మకాలు

## 3 రోజుల్లో 400 కోట్ల విక్రయాలు

## - కల్లు గీత కార్మికులకు రాష్ట్రంలో 340 మద్యం షాపుల కేటాయింపుకు రంగం సిద్ధం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంక్రాంతి వేళ మద్యం భారీగా అమ్మకాలు జరిగాయి. ప్రభుత్వం కొత్త మద్యం పాలసీలో భాగంగా రూ 99 కే క్వార్టర్ మద్యం అందుబాటులోకి తెచ్చింది. కొత్త సంవత్సరం వేళ భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి... ఇప్పుడు సంక్రాంతికి ఆ రికార్డు బ్రేక్ అయింది. తాజాగా సంక్రాంతి 3 రోజుల్లో 400 కోట్ల అమ్మకాలు జరిగాయి. సాధారణం కంటే 160 కోట్లు ఎక్కువగా అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా వినియోగం ద్వారా లిక్కర్ సేల్స్ కొత్త రికార్డు నెలకొల్పాయి. ఇక, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లు గీత కార్మికుల కు రాష్ట్రంలో 340 మద్యం షాపుల కేటాయింపుకు రంగం సిద్ధమైంది.ఏపీలో మరిన్ని మద్యం దుకాణాలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు జిల్లాల వారీగా కొత్త మద్యం దుకణాల నోటిఫికేషన్ జారీకి రంగం సిద్దం అవుతోంది. కొత్త మద్యం పాలసీ అమలు తరువాత ఏపీ లో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. సంక్రాంతి వేళ మద్యం సేల్స్ కొత్త రికార్డు నెలకొల్పాయి. ఏకంగా మూడు రోజుల్లో రూ 400 కోట్ల మేర అమ్మకాలు జరిగాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వినియోగం జరిగినట్లు అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కల్లుగీత ఉపకులాల వారీగా వారం రోజుల్లో వీటికి నోటిఫికేషన్ జారీ చేయనుంది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైవేటు మద్యం షాపుల పాలసీలో 3,396 షాపులకు లైసెన్సులు జారీచేశారు. అందులో 10శాతం ఇప్పుడు గీత కులాలకు ఇవ్వనున్నారు. అలా వచ్చే 340 షాపుల్లో నాలుగు షాపులు సొండి కులానికి విడిగా కేటాయిస్తారు. గతంలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన కుటుంబానికి ఒక షాపును కేటాయించనున్నారు. మిగిలిన 335 షాపులకు నోటిఫికేషన్ జారీచేస్తారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. దరఖాస్తు రుసుము రూ.2లక్షలుగా ఉంది. అయితే లైసెన్స్ ఫీజులు సగం చెల్లిస్తే సరిపోతుంది. 2016లో చేసిన స్మార్ట్ పల్స్ సర్వేని కులాల జనాభాకు ప్రామాణికంగా ఈ దుకాణాల ఏర్పాటుకు నిర్ణయించారు. తిరుపతి జిల్లాలో అత్యధికంగా 23 షాపులు గీత కులాలకు కేటాయించారు. అల్లూరి జిల్లాలో ఒక్క టీ లేదు. అనంతపురంలో 14, శ్రీసత్యసాయిలో 9, అన్నమయ్యలో 11, చిత్తూరులో 10, తూర్పు గోదావరిలో 13, కాకినాడలో 16, కోనసీమలో 13, బాపట్లలో 12, గుంటూరులో 13, పల్నాడులో 13, కడపలో 14, కృష్ణాలో 12, ఎన్టీఆర్‌లో 11, కర్నూలులో 10, నంద్యాలలో 11, నెల్లూరులో 18, ప్రకాశంలో 18, పార్వతీపురం మన్యంలో 4, శ్రీకాకుళంలో 18, అనకాపల్లిలో 15, విశాఖ 14, విజయనగరంలో

16, ఏలూరులో 14, పశ్చిమగోదావరిలో 18 షాపులు గీత కులాలకు కేటాయించ నున్నారు. ఇందు కోసం గీత కులాలను మూడు కేటగిరీలు చేశారు. ఎకేటగిరీలో యాత, బికేటగిరీలో గౌడ, ఈడిగ, గౌడ(గమళ్ల), కలాలీ, గౌండ్ల, శ్రీసాయన, సొండి, శెట్టిబలిజ కులాలు ఉన్నాయి. ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

# రెండు రాష్ట్రాల సిఎంలు కలిసి ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి చర్చించాలి

## రాజ్యసభ మాజీ సభ్యుడు టిజి వెంకటేష్



**కర్నూలు విద్య,జనవరి 17, ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి చర్చించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. మాకు రావాల్సిన ఆస్తులు, భవనాలపై తెలంగాణ నాయకత్వం ముందుకు రావాలి. తెలంగాణ ఆర్థికంతా అభివృద్ధి చెందింది. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం బదులుగా ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిర్మాణం చేయాలని కేంద్రమంత్రి గట్కరిని కోరడం జరిగిందన్నారు. రాష్ట్రం సమైక్యంగా ఉండాలని పోరాడింది టీజీ వెంకటేష్, రాయలసీమ వాసులు అన్నారు. కొంత మంది కేంద్ర మంత్రులు తెలంగాణకు అనుకూలంగా వ్యవహారించారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర విభజనకు ఒప్పుకోలేదు. మూడు నాలుగు సంవత్సరాల పాటు రాష్ట్ర విభజన జరగకుండా చూశాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ కావాలని పోరాడింది రాయలసీమ హక్కుల ఐక్యవేదిక అన్నారు. కొంత మంది న్యాయవాదులు రంగులు పూసుకొని మాట్లాడారు. అందుకే హైకోర్టు రాలేదు. చిరంజీవి బిజెపిలో వస్తునా న్నరన్న వార్తల్లో నిజం లేదు. చిరంజీవి, పవన్‌కళ్యాణ్, మోడీతో మంచి అనుబంధం ఉంది. అంతమాత్రాన పార్టీలో చేరతారని ఎలా చెపుతారన్నారు. కర్నూలులో పారిశ్రామిక విప్లవం వస్తుందని మంత్రి టీజీ భరత్ కృషితో ప్రాజెక్టులు రాబోతున్నాయన్నారు. ఏడు నెలల్లో పారిశ్రామిక వేత్తలకు భరోసా ఇచ్చారు. హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు ఈప్రభుత్వం పూర్తి చేయాలని, కృష్ణబోర్డుకు బదులుగా కృష్ణా జలాలు మకు పూర్తిగా కేటాయించాలని టీజీ వెంకటేస్ పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కును కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - గనులు,భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,జనవరి 17,ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10,300కోట్లతో కేంద్రం రివైవల్ ప్యాకేజీ ప్రకటించడం కూటమి ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తంచేశారు.శుక్రవారం మంత్రి మీడియా మాట్లాడుతూ రూ.10,300కోట్లు కేటాయించడం కూటమి ప్రభుత్వం పనితీరుకి నిదర్శనం,ఉత్తరాంధ్ర మణిహారం విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10,300కేటాయించినందుకు ప్రధాని మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత పాలకులు విశాఖ ఉక్కుని నాశనం చేసేందుకు కుట్రలు చేశారు.స్టీల్ ప్లాంట్ ఆస్తుల్ని కబ్జాచేసేందుకు పోస్కో కంపెనీతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ మొత్తాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేసినట్లు మాజీ సిఎస్ బయటపెట్టారు.కూటమి అధికారంలోనికి రాగానే విశాఖ కేంద్రం గా రూ.2లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టాం.ఇప్పుడు విశాఖు తలమానికంగా నిలిచే విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆదుకోవడానికి రూ.10,300కోట్లు సాధించాం.విశాఖ ఉక్కు విషయంలో కూటమి ప్రభుత్వం చొరవ పట్ల ఉక్కు దిగ్గజం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కుట్రలు చేయడం తప్ప అభివృద్ధి చేతకాని వైసీపి నేతలు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి.జగన్ అండ్ కో రాజధాని పేరుతో విశాఖలో లూటీ చేశారు.ఋషికొండకు బొడుగుండు కొట్టి ప్రజల సొమ్ముతో జల్సా చేశారు.కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుండి అభివృద్ధి పై దృష్టి పెట్టాం.ప్రజల కోసం ఆలోచించే వారికి..ప్రజల్ని పీక్కు తినేవారికి తేడాను ప్రజలు తెలుసుకున్నారు.విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ప్రకటించారు.

# సంకటహార చతుర్థి హోమాలు



సంకట హారచతుర్థి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 17 ప్రభాతవార్త** శ్రీకాళ హస్తీశ్వరాల యంలో వెలసిన బుజి బుజి వినాయక ఆలయం వద్ద శుక్రవారం సంకటహార చతుర్థి పూజల సందర్భంగా ప్రత్యేక హోమాలను నిర్వహించారు. గతంలో ఆలయం తరఫునే నిర్వహించే పూజలను ఓ సేవగా మార్చారు. భక్తుల భాగ స్వామ్యంతో పూజలు నిర్వ హిస్తున్నారు.ఇఓ టి. బాపిరెడ్డి స్థానిక ఉత్సవాలకు ప్రాధా న్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యం లో సంకటచతుర్థి హోమాలు పూజలు, ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ఇ న్స్ పెక్టర్ హరియాదవ్‌లు పర్యవేక్షించారు.ఉత్సవాలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్వహిస్తున్నారు. దాంతో భక్తుల నుంచి కూడా విశేష స్పందన వస్తుంది.ఈ నేపథ్యంలో శుక్రవారం వినాయకుని కలశ స్థాపన గావించారు. ఆలయ ఎస్ఓ నాగభూషణం యాదవ్ సంకల్పంతో ఆలయ అర్చకులు ఎస్ఎంకె శ్రీనివాసులు గురుకుల్ స్థానిక సంప్రదాయం, ఆచారాల మేరకు పూజలు నిర్వహించారు. హోమాలు ఏర్పాటు చేసారు. హోమాలు నిర్వహించి పూజలు జరిపారు.భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఇక్కడి బుజ బుజ వినాయకుని ఆలయానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఇక్కడ మొక్కులుమొక్కుకున్నవారి మనోభీష్టాలు నెరవేరు తాయనే నమ్మకం ఉంది. ఈ నేపథ్యంలో సంకటహార చతుర్థి పూజలు నిర్వహించారు.


# ఫిబ్రవరి 17నుండి తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు

**విజయవాడ, జనవరి 17, ప్రభాతవార్త :** అంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ఎక్స్‌పో (ఐటిసిఎక్స్) రెండవ ఎడిషన్‌తో మహోన్నతంగా ప్రారంభిస్తున్నట్లు నిర్వహకులు వెల్లడించారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాల మద్దతుతో టెంపుల్ కనెక్ట్ ఇండియా ద్వారా అభివృద్ధి చేసిన ఐటిసిఎక్స్, ప్రపంచవ్యాప్తంగా దేవాలయాల సమగ్ర నిర్వహణకు ప్రత్యేకంగా అంకితమైన ప్రతిష్టాత్మక వేదికగా నిలుస్తుందన్నారు.

# రాష్ట్రానికి అదనపు పని దినాలు కేటాయించండి

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి అదనపు పని దినాలు కల్పించాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలను పంపింది. కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన ఉపాధి పనిదినాలు పూర్తి కావొస్తుండటంతో రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ అదనపు పనిదినాలు కోసం ప్రతిపాదనలు పంపింది. 2024- 25 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 21.50 కోట్ల పనిదినాలను మన రాష్ట్రానికి కేటాయించింది. వాటిలో ఇప్పటికే 20.45 కోట్ల పనిదినాలను కల్పిస్తూ పనులు చేపట్టడంతో ఇక 1.55 కోట్ల పనిదినాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మార్చి నెలాఖరు వరకు కూలీలకు పనులు కల్పించాలంటే అదనపు పనిదినాలు అవసరమవుతాయి. ఏటా మన రాష్ట్రానికి 25 కోట్ల పనిదినాలతో లేబర్ బడ్జెట్ కేటాయిస్తారు. ఇప్పటికే 21.50 కోట్లు పనిదినాలు కల్పించినందున మిగిలిన 3.50 కోట్ల పనిదినాలు కూడా కల్పించాలని గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖకు ప్రతిపాదనలు పంపారు.

# సిఐడి మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పివి సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీ నియామకం



సిఐడి మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి**సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. :సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్‌పై ఎంక్వయిరీ అథారిటీగా ఆర్పీ సిసోడియా సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ అథారిటీ కి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా నేతృత్వం వహించనుండగా, విజిలెన్స్ డీజీ హరీష్ కుమార్ గుప్తాను ప్రెజెంటింగ్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సాధ్యమైనంత త్వరగా సునీల్ కుమార్‌పై ఉన్న అభియోగాలపై నివేదిక ఇవ్వాలని అథారిటీని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రఘురామకృష్ణరాజు కేసులో నిందితుడు తులసి బాబు బెయిల్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగం కేసులో అరెస్ట్ అయిన కామేపల్లి తులసి బాబు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఇందులో తమను కూడా ప్రతివాదిగా చేర్చుకోవాలని రఘురామ కృష్ణంరాజు వేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను ధర్మాసనం అనుమతించింది. ఆర్ఆర్ఆర్ ఇంప్లీడ్ పిటిషన్ తరపున న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. తులసి బాబుకు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. రఘురామ కృష్ణం రాజుపై థర్డ్ డిగ్రీ చేసిన వ్యవహారంలో అతనికి సంబంధం లేదని, దీనికి సంబంధించి ప్రాసిక్యూషన్ కూడా ఎటువంటి ఆధారాలు చూపించలేకపోయిందని తులసి బాబు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రభుత్వ తరపున న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ.. తులసిబాబు పోలీసు కస్టడీలో ఎటువంటి వివరాలు వెల్లడించలేదని, అందువల్ల పోలీస్ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్ ప్రస్తుతం సెషన్స్ కోర్టులో పెండింగ్‌లో ఉందని చెప్పారు. కస్టడీ పిటిషన్‌పై రేపు విచారణ ఉందని కోర్టుకు వివరించారు. ఈ క్రమంలో ఈ కేసును జనవరి 20కి వాయిదా వేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరారు. దీంతో ఈకేసు విచారణను హైకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రైవేటు వ్యక్తి అయిన తులసిబాబును ఈనెల 8న సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు విచారణ జరిపిన పోలీసులు ఆపై అరెస్ట్ చేశారు. ఈ కేసులో పోలీసు కస్టడీలో ఉన్న రిటైర్డ్ ఏఎస్పీ విజయ్‌పాల్‌ను తులసి బాబును ఒకే చోట కూర్చోబెట్టి ప్రశ్నలు సంధించారు. అనంతరం విజయ్‌పాల్‌ను పంపించి వేసి తులసి బాబు ప్రత్యేకంగా విచారించారు. ఈ క్రమంలో కొంత మేర సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. అయితే పోలీసుల విచారణకు సహకరించకపోవడంతో పాటు బలమైన ఆధారాలు ఉండటంతో తులసిబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆర్టీసి బస్సుల్ని డ్రైవర్లు ప్రమాదరహితంగా మార్చాలి

### - ఆర్టీసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం, జనవరి 17 ప్రభాతవార్త :** ఆర్టీసీ సంస్థలో ప్రమాదాలను డ్రైవర్లు సున్నాశాతానికి తీసుకురావాలని ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడారు. ప్రస్తుతం ఆర్టీసీలో ప్రమాదాల శాతం 0.06గా ఉందన్నారు. దీన్ని సంపూర్ణ ంగా సున్నాకు చేర్చాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదాల నివారణకు తమవంతు సహకారం అందించాలని కోరారు. విధుల్లో ఉన్నపుడు మానసికంగా, శారీరకంగా ఉత్తేజితులై ఉండాలన్నారు. వందలాది మంది ప్రయాణీకుల జీవితాలు తమ చేతుల్లో ఉంటాయనే విషయం మరువరాదన్నారు. బస్సులు నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడడం వంటివి మానుకోవాలని సూచించారు. ఆర్టీసీ సంస్థలో ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేయాలన్నారు. రాష్ట్రంలో మరలా ఆర్టీసీని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో లాభాల పట్టించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇదివరకు వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన నైటౌట్ నగదును సైతం తమప్రభుత్వం మరలా మంజూరు చేసిందనా న్నరు. కుప్పం డిపోను 70 కోట్లతో మోడల్ బస్‌స్టేషన్‌గా నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రయాణీకులకు నాణ్యమైన సేవలే లక్ష్యంగా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ గోపీనాథ్, రాష్ట్ర నేత గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, కౌన్సిలర్ సోమశేఖర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, జనసేన నరేష్, చిరువ్యాపారుల సంఘం అధ్యక్షుడు మంజునాథ్, ఆర్టీసీ నేతలు బలరాంమూర్తి, మునెప్ప పాల్గొన్నారు.




## ఇద్దరు పిల్లలున్నవారికే స్థానిక ఎన్నికల్లో అవకాశం : సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 17, ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే పోటీకి అవకాశం కల్పించే ఆలోచన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం సీఎం చంద్రబాబు కేబినేట్ మీట్ తరువాత టీడీపీకి చెందిన మంత్రులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంలోనే స్థానిక సంస్థల్లో పోటీకి అభ్యర్ధికి ఇద్దరికంటే ఎక్కువ పిల్లలు ఉండకూడదనే నిబంధన మన ప్రభుత్వం ఎత్తి వేసిందన్నారు. ఈ స్థాయిలో పోటీకి అర్హతను ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలనే కీలక ప్రతిపాదన చేసే అంశంపై మంత్రులతో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే కొత్త అర్హత తెర పైకి తీసుకొచ్చారు. ఈ మేరకు చట్టం తీసుకొస్తామని వెల్లడించారు. రాబోయే రోజు ల్లో క్ల చెప్పుకొచ్చారు. చట్టం చేసిన తర్వాత పిల్లలు కనేవారికే ఇది వర్తిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దీంతో, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉన్నవారికే అవకాశం దక్కేలా కొత్త చట్టం సిద్ధం అవుతోంది. రాబోయే రోజు ల్లో కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. చట్టం చేసిన తర్వాత పిల్లలు కనేవారికే ఇది వర్తిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దీంతో, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలు ఉన్నవారికే అవకాశం దక్కేలా కొత్త చట్టం సిద్ధం చేయాల్సి ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గటం పైన ఆసక్తికర విశ్లేషణ చేసారు. 2026 లో ఏపీ జనాభా 5.38 కోట్లు ఉంటుందని అంచనాగా చెప్పారు. అయితే, క్రమేణా మార్పు లు చేసుకుంటూ..2051 నాటికి 5.41 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు. ఇది ప్రమాదకరమని పేర్కొన్న చంద్రబాబు ప్రతీ జంటకు 2.1 మంది పిల్లలు జన్మిస్తేనే జనాభా సక్రమ నిర్వహణ సాధ్యం అవుతుందని విశ్లేషించారు. అందులో భాగంగా ఎన్నికల్లో పోటీ చేసే వారి కోసం కొత్త చట్టం తెచ్చే ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ చట్టం ద్వారా కొత్త విధానం ప్రకారం, సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్, కార్పొరేషన్ ఛైర్మన్, లేదా మేయర్ వంటి పదవులకు పోటీ చేయాలనుకునే వ్యక్తులు కనీసం ఇద్దరు పిల్లలను కలిగి ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. గతంలో జనాభా పెంపు వద్దని చెప్పే పరిస్థితులు ఉండేవని.. జనాభా నియంత్రణ కోసం ప్రోత్సాహకాలు ఇచ్చే అవసరం ఉండేదని చంద్రబాబు గుర్తు చేసారు.

కానీ, ఇప్పుడు పరిస్థితుల్లో మార్పులు వచ్చాయని చంద్రబాబు పేర్కొన్నారు. జనాభా ప్రోత్సహించేలా ఎన్నికల నిర్వహణలో కొత్త చట్టం దిశగా ఆలోచన చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

## దళితుల విభజన దేశానికి ప్రమాదం

### - కేంద్ర మాజీ మంత్రి చింతామోహాన్




**గూడూరు, జనవరి 17 ప్రభాతవార్త :** దళితులను విభజిస్తే దేశం నాలుగు ముక్కలవుతుందని, దళిత విభజన వద్దు అది దేశానికి ముద్దు అని అన్నారు. ఇది తప్పు అని వెంటనే విరమించుకోవాలని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ డిమాండ్ చేసారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం, గూడూరు టవర్ క్లాక్ ఎదుట కాంగ్రెస్ శ్రేణులు ఆందళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు అన్యాయం చేయాలన్న ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ఉంది. దీన్ని నేను ఖండిస్తున్నాను. ఇండ్లల్లో కూర్చొని దళితుల మోనంగా ఉన్నారని, చంద్రబాబు న ా య ు డ ు ఊహించుకుంటున్నాడు. కానీ ఏరోజైనా, ఏ క్షణమైనా, దళితులు రోడ్లపైకి రాక తప్పదు అన్నారు. విభజించి పాలించాలనే కుట్రలు జరుగుతావుంది. అందులో భాగంగానే కొంతమంది దుష్టశక్తులు సుప్రీం కోర్టుకి వెళ్లారు. పనికిమాలిన జడ్జిమెంట్ తెచ్చారు. దాన్ని అడ్డం పెట్టుకుని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకసభ్య కమిషన్ వేశారు. మిశ్రా దళితుల ఇళ్లకు ఎప్పుడూ పోలేదు. కనీసం దళితులకు మంచినీళ్లు కూడా ఇవ్వలేదు. మొన్న మిశ్రా ఒంగోలెల్లి దళితుల మధ్య తగాదా పెట్టాడన్నారు. భారత రాజ్యాంగంలో దళితులను విభజించమని, ఎక్కడా రాయలేదు. దేశానికి స్వాతంత్రం రాకముందు అంటరానితనం ఘోరంగా ఉండేది. ఇంకా పూర్తిగా పోలేదు. కొన్ని రాష్ట్రాల్లో అంటరానితనం ఇంకా ఉంది. మన ప్రాంతంలో కూడా అక్కడక్కడా వుంది. అంటరాని తనంలో ఉన్న దళితులకు కాంగ్రెస్ పార్టీ, గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ కృషి వల్ల దళితులకు 15 శాతం, గిరిజనులకు 7:30 శాతం రిజర్వేషన్లు వచ్చాయి. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ కృషి వల్ల వెనుకబడిన వర్గాలకు 27 శాతం విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించబడిందన్నారు. చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ పార్టీ దయవల్ల ఎమ్మెల్యే అయ్యాడు. మంత్రయ్యాడు. నేడు నాలుగోసారి ముఖ్యమంత్రై ఆయన చేయాల్సింది ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఇంటిలో నిరుద్యోగులున్నారు. ధరలు పెరిగిపోయింది. టాక్సు విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచించకుండా, ఎస్సీ వర్గీకరణ పై పడ్డాడు. విభజన చట్టంలో రెండో అతి ముఖ్యమైన అంశంగా దుగరాజ పట్టణ ఓడరేవును తీసుకొచ్చాము. దాని గురించి చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదు. అమరావతి, పోలవరం అంటాడే తప్ప, దుగురాజపట్నం పోర్టుకు ఆలోచన చేయడం లేదు. వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాను. పక్షుల పేరు పెట్టి 6 కోట్లు తెచ్చారు. దీంట్లో అవినీతి దాగివుంది. తిరుపతి జిల్లా కలెక్టర్ జాగ్రత్త 6 కోట్ల రూపాయల్లో అవకతవకలు జరిగితే నేనూరుకోను అని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ అన్నారు.

## పోలవరం ప్రాజెక్టు పై ప్రభుత్వం కీలక నిర్ణయం

### - నేటి నుంచే నూతన డయాఫ్రం పనులు ప్రారంభం!

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక డయాఫ్రం వాల్ నిర్మాణం పనులు ముందుకు సాగనున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి ఈ నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ సిద్ధం అవుతోంది. ఈ మేరకు కేంద్ర జల సంఘం తమ నిర్ణయాన్ని పోలవరం ప్రాజెక్టు అథారిటీకి స్పష్టం చేసింది. దీని పైన చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వెంటనే డయాఫ్రం నిర్మాణ పనులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని అనుసరించి శనివారం నుంచే పనులు ప్రారంభించేందుకు పూర్వరంగాన్ని సిద్ధం చేస్తున్నారు, పోలవరం ప్రాజెక్టులో కీలక నిర్మాణం పై నిర్ణయం జరిగింది. ప్రాజెక్టులో అనేక తర్జన భర్జనల తరువాత డయాఫ్రం వాల్ నిర్మాణానికి సంబంధించి బిగ్ అప్డేట్ వచ్చింది. సెంట్రల్ సాయిల్‌మెటీరియల్స్ రీసెర్చ్ స్టేషన్ ప్రతిపాదించిన టీ5 ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమాన్నే నిర్మాణంలో ఉపయోగించాలని కేంద్ర జల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి తన నిర్ణయాన్ని తెలియజేసింది. దీంతో, సీఎం చంద్రబాబు ఆమోదిస్తే రేపటి నుంచే ఈ పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు యంత్రాలు, నిపుణులను కూర్చుకున్న బావర్ సంస్థ కూడా ఇందుకు సంసిద్ధంగా ఉంది. డయాఫ్రం వాల్ నిర్మాణంలో ఎల్ అండ్ టీ సంస్థతో కలసి బావరే టీ5 మిశ్రమాన్ని ఉపయోగిం చింది. ఇప్పుడూ ఇదే వాడాలని జల సంఘం ఆదేశించింది. కానీ, కాంక్రీట్ మిశ్రమంపై అమెరికా, కెనడా నిపుణులకు అవగాహన లేదని పీపీఏ, జల వనరుల శాఖ తో పాటుగా కేంద్ర సంస్థలు తమ అభిప్రాయం వెల్లడించాయి. గతంలో జలసంఘం బాధ్యతలు చేపట్టిన ఏబీ పాండ్యా మాత్రం ఆ నిపుణుల మాటకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. వారు టీ16 మిశ్రమాన్ని వాడాలని సూచించారు. కాగా.. అంతర్జాతీయ నిపుణులు పోలవరంపై ఇప్పటిదాకా ఇచ్చిన సలహాలన్నీ వృథాగా మిగిలిపో యాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే పనులు ఇప్పుడు రెండు వారాలు ఆలస్యమైనప్పటికీ ఈ ఏడాది చివరిలోగా డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తిచేసి తీరాలని బావర్‌కు జలవనరుల శాఖ లక్ష్యం విధించింది. ఇప్పుడు కేంద్ర జల సంఘం ఆమోదంతో పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఈ డయాఫ్రం వాల్ నిర్మాణం పైన ఏపీ ప్రభుత్వానికి ఇచ్చిన తాజా సమాచారం పైన ఈ రోజు ముఖ్యమంత్రి సమీక్షించి నిర్ణయం తీసుకున్నారు.



దయా ఫ్రం వాల్ నిర్మాణానికి పునాదుల తవ్వకాలకు సిద్ధం చేసిన కట్టర్,గ్రాబర్లు

## ప్రకాశం బ్యారేజ్ దిగువన వరద రక్షణ గోడను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం

### - సమాచార మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నది కుడివైపు హద్దులో లో ప్రకాశం బ్యారేజ్ దిగువన కూడా శాశ్వత ప్రాతిపదికన వరద రక్షణ గోడను నిర్మించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ?రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మంత్రి కొలుసు పార్థసారథి పలు అంశాలు మీడియాకు వివరించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం తాడేపల్లి గ్రామ పరిధిలో ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నదికి కుడి మార్జిన్ లో 0.9 కి.మీ నుండి 2.61కి.మీ వరకు వరద రక్షణ గోడ నిర్మాణ పనులకు రూ.294.20 కోట్లతో పరిపాలన అనుమతి మంజూరీ కోసం చేసిన ప్రతిపాదనలకు ఈ రోజు నిర్వహించిన రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందని వివరించారు.. ప్రతి ఏడాది వర్షాకాలంలో కృష్ణా నది వరద ఉధృతి కారణంగా తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహాబాడు కాలనీ తదితర ప్రాంతాలు ముంపునకు గురై బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వరద సమయంలో ఈ ముంపు ప్రాంతాల వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక పునరావాస కార్యక్రమాలను నిర్వహించాల్సి వస్తున్నది. విజయవాడ వద్ద కృష్ణా నది ఎడమవైపు మార్జిన్ లో వరద రక్షణ గోడను నిర్మించడం వల్ల గత ఏడాది సెప్టెంబరులో కృష్ణా నది వరద సమయంలో 11.43 లక్షల క్యూసిక్కుల వరద ప్రవాహం వచ్చినప్పటికీ కృష్ణ లంక, రాణీగారి తోట తదితర పల్లపు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా కాపాడటం జరిగింది. ఇదే తరహాలో కృష్ణా నది కుడివైపు మార్జిన్ లో ప్రకాశం బ్యారేజ్ దిగువన కూడా శాశ్వత ప్రాతిపదికన వరద రక్షణ గోడను నిర్మించాలని తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహాబాడు కాలనీ తదితర పల్లపు ప్రాంతాల ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ వరద రక్షణ గోడ నిర్మాణానికి మంత్రి మండలి ఆమోదం తెల్పింది. నాగావళి నదిపై సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్ ఎడమ హెడ్ స్లూయిస్‌కు కుడివైపున 2.7 మెగావాట్ల మినీ హైడల్ స్కీమ్‌ను ఏర్పాటు చేయడానికి మే ఎన్‌కాన్స్ లిమిటెడ్‌కు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ మినీ హైడల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ అనుకూల గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం కలుగుతుంది. ప్రాజెక్ట్ సమీప ప్రాంతాల్లో వోల్టేజ్ పరిస్థితులను మెరుగుపడటంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివృద్ధి మరియు నీటి రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం చేకూరనుంది. భవిష్యత్తులో ఏర్పాటు చేసే చిన్న చిన్న పవర్ ప్లాంట్లలో ఎస్.హెచ్.జి. మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా ఉపాధి కల్పిస్తూ మహిళా సాధికారత సాధనకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని, ఆర్థిక పరిస్థితిని ఏ విధంగా పెంచాలనే అంశంపై కూడా మంత్రిమండలిలో చర్చించడం జరిగింది. స్వర్ణాంధ్ర విజన్ 2047 ఆశయాల సాధనకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చేందుకు పూర్తి స్థాయిలో అందరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించడం జరిగింది.




## కర్ణాటక సంకీర్తనోత్సవ్‌కు వెల్లువెత్తిన ఆదరణ

**హైదరబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కర్ణాటక సంకీర్తనోత్సవ్‌కు గత పది సంవత్సరాలుగా రసజ్ఞుల నుంచి ఆదరణ పెరుగుతోంది. హైదరాబాద్‌లో ఐదురోజులపాటు గాత్రం, వాయిద్యాలు, హిందుస్తానీ అభంగ్ సంకీర్తనలు, హరికథలు, సంకీర్తనల ఝురితో సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు కళా న్వితంగా జరిగాయి. సాంప్రదాయ ట్రస్ట్ సంకీర్తనోత్సవం 16 రోజులపాటు నిర్వహించారు. పది సంవత్సరాల వేడుక పురస్కరించుకొని యువ కర్ణా టక సంగీత విద్వాంసులతో యువ సంకీర్తనోత్సవం పేరుతో నాంది పలి కారు. ప్రతిరోజు ప్రధానకచేరికి ముందు స్వరభంగిమ, స్వరలయ, స్వర భారతి విద్యార్థులతో స్వల్పకాలిక కచేరీలు కూడా నిర్వహించారు. హోలీప్యాడ్ ప్రైవేట్ లిమిటెడ్ సుజన రంజని, తుంబురు మ్యూజిక్ అకాడమి సౌజన్యంతో వీటిని నిర్వహించారు. కెవిస్‌రావు, కె.సునీతా సంగీత శైలిని సమీక్షించారు.

# తిరుమల సమాచారం

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో నేడు శ్రీవారి కళ్యాణోత్సవం

### - ఉత్తరాదిభక్తులకు అరుదైన అవకాశం

**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన ,పవిత్రమైన ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో శనివారం శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. కోట్లాదిమంది భక్తులు దేశంనలుమూలల నుండి ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఇక్కడ టిటిడి ప్రత్యేకంగా శ్రీవారి నమూనా ఆలయాన్ని నిర్మించి భక్తులకు స్వామివారి సేవలు, నిత్యకైంకర్యాలు జరిపింపజేస్తోంది. మహాకుంభమేళా దశాశ్వమేధ ఘాట్ వద్ద ఈ కల్యాణోత్సవం వైభవంగా జరిపించనుంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఫిబ్రవరి 26వతేదీ వరకు జరిగే ఈ మహాకుంభమేళాలోజనవరి 18, 26వతేదీ, తిరిగి ఫిబ్రవరి 3,1తేదీల్లో భక్తుల సౌలభ్యంకోసం శ్రీవారి కల్యాణోత్సవాలు నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఉత్తరాధి భక్తులు విశేషంగా పాల్గొనే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీ నియంత్రణ, ఏర్పాట్లుపై టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, ఐటి జిఎం శేషారెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవితో కలసి సమీక్షించారు. అలాగే జనవరి 29వతేదీ మౌని అమావాస్య, ఫిబ్రవరి 3న వసంతపంచమి, ఫిబ్రవరి 12న మాగపౌర్ణమి, 26న మహాశివరాత్రి పర్వదినాలు ప్రధానరోజులుగా టిటిడి పరిగణించి అధికంగా భక్తుల రద్దీ ఉంటుందని అంచనా. టిటిడి విజిలెన్స్ అధికారులు, ప్రయాగ్‌రాజ్‌పోలీసులు సమన్వయంగా భక్తులకు క్యూలైన్ల ఏర్పాటు, క్రమద్దీకరణ , అవసరమైన సౌకర్యాలు కల్పించుకోవాలని, చిన్నలడ్డూలను అందుబాటులో ఉంచుకోవాలని ఇఒ సూచించారు.



## వైకుంఠద్వార దర్శనంతో మనసు ఆనందం

### - శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి



**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనంతో మనసు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో శుక్రవారం ఉదయం సినీ నిర్మాత అంబికా కృష్ణ, దర్శకుడు రాజమౌళితండ్రి విజయేంద్రప్రసాద్, తమిళ సినీనటి నీలిమారాణి, సినీనటి దివివైద్య, నిర్మాత రాక్‌లైన్ వెంకటేశ్, రిలయన్స్ సిఇఒ పిఎంఎస్ ప్రసాద్, విశ్రాంత డిజిపి ఆర్‌పి ఠాకూర్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరూ సాంప్రదాయదుస్తులు ధరించి నుదుటిన తిరునామంతో గోవింద నామస్మరణ చేసుకుంటూ ఆలయంలో భక్తిని చాటుకున్నారు. వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యంతో ఆనందం వ్యక్తం చేశారు. పలువురు అభిమానులు ,భక్తులు ఆలయం వెలుపల సినీప్రముఖులతో ఫోటోలు తీసుకునేందుకు ఆసక్తిచూపారు.

## చాగంటి ప్రవచనాల తేదీ మార్పుపై రాద్ధాంతం చేయొద్దు

### - పుకార్లు నమ్మొద్దని టిటిడి విజ్ఞప్తి


**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి మహతి ఆడిటోరియంలో ప్రవచనకర్త డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు నిర్వహించాల్సిన ప్రవచనాల తేదీ మార్పుపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారం అసత్యమని, దీనిపై కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేయడం మంచిదికాదని టిటిడి తీవ్రంగా హెచ్చరించింది. డాక్టర్ కోటేశ్వరరావు సూచనల మేరకు ప్రవచనాలను మార్పుచేయడం జరిగిందన్నారు. ఈనెల 8వతేదీ తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో 16న జరగాల్సిన ప్రవచన కార్యక్రమాన్ని వాయిదా వేస్తే మంచిదని టిటిడి విజ్ఞప్తి మేరకు ఆయన అంగీకరించారన్నారు. త్వరలోనే ప్రవచనాలు ఇప్పించే తేదీని టిటిడి ఖరారుచేసి తెలియజేస్తుందని పేర్కొంది. అంతేగానీ టిటిడి కోరిక మేరకు ఆయన 14వతేదీ తిరుమలకు చేరుకుని శ్రీవారిని వైకుంఠద్వారంలో దర్శించుకున్నారని, ఆయన కేబినేట్‌ర్యాంకు ప్రోటోకాల్ ప్రివిలేజ్ ఉండటంతో దర్శనాలు టిటిడి ఏర్పాటుచేసి సాఫీగా ఆయనకు గౌరవం ఇవ్వడం జరిగిందని తెలిపింది.

ఆయన బయోమెట్రిక్ నుండి ఆలయంలోనికి చేరుకునే అవకాశం ఉన్నా వైకుంఠమ్ 1నుండి ఆలయంలోనికి వచ్చారని,

ఆయనకు ఎక్కడా ఇబ్బందులు, అసౌకర్యం కలగలేదని టిటిడి తెలిపింది. ఆయన అసహనంతో ప్రవచనాల తేదీని మార్పుచేశారని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపింది.

## శక్తిపీఠంలో అంబికా కృష్ణ

**తిరుపతి,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా రామచంద్రా పురం మండలం రాయలచెరువు సమీపంలో వెలసిన శ్రీశక్తిపీఠంను శుక్రవారం మధ్యాహ్నం అంబికా దర్బార్‌బత్తి ఉత్పాదకుడు అంబికా కృష్ణ సంద ర్శించాడు. ఆయనకు పీఠం వద్ద మేనేజింగ్ కార్యదర్శి శ్రీకాంత్, ఆస్థాన పండితులు రమేశ్‌శర్మ స్వాగతం పలికి పీఠం విశిష్టతలను తెలిపారు. అనంతరం సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి, శక్తిపీఠాధీశ్వరి రమ్యానందభారతీస్వామి ఆశీస్సులందజేశారు.



## ఇన్‌క్యాప్‌కు డైరెక్టర్ల నియామకం

**విజయవాడ జనవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి:** మౌలిక సదుపాయాలు పెట్టుబడులు శాఖ కు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌ను తిరిగి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మౌలిక సదుపాయాలు ,పెట్టుబడుల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ముఖ్య కార్యదర్శిని ఛైర్మన్‌గా వివిధ శాఖలకు చెందిన 8 మందిని డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. ఇన్‌క్యాప్ వీసీఎండీ రవాణా, రోడ్లు, భవనాల శాఖ, ఆర్థికశాఖ మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖలకు చెందిన ప్రభుత్వ ప్రేత్యేక ప్రధాన కార్యదర్శి/ముఖ్య కార్యదర్శులు, ఏపీ మ్యారిటైం బోర్డు సీఈవో, ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ, ఏపీ ఫైబర్‌నెట్ లిమిటెడ్ ఎండీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ అదనపు సెక్రటరీ/జాయింట్ సెక్రటరీ/డిప్యూటీ సెక్రటరీలు డైరెక్టర్లుగా వ్యవహరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.

## తెలుగు రాష్ట్రాల పిసిపిఓగా సిద్ధార్థ కట్టి

**గుంతకల్లు రైల్వే,జనవరి 17,ప్రభాతవార్త** దక్షిణ మద్య రైల్వే జోన్‌లో గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న పిసిపిఓ పోస్టును భర్తీ చేస్తూ రైల్వే బోర్డు సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మద్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా సిద్దార్థ కట్టిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం రైల్వే బోర్డు యాజమాన్యం విభాగం ప్రత్యేక డిప్యూటీ కార్యదర్శి ఆశా మురళీధరన్ ఆదేశాలు జారీ చేశారు. 1996లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఆయన ఐఆర్‌పిఎస్ క్యాడర్‌కు ఎంపికైన అధికారి సిద్దార్థ కట్టి ప్రస్తుతం తూర్పు తీర రైల్వే జోన్‌లో పిసిపిఓగా పనిచేస్తున్నారు.

# 'హరి హర వీరమల్లు' నుంచి సాంగ్ రిలీజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం హరి హర వీరమల్లు పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్. ప్రముఖ నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్న హరి హర వీర మల్లు చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి మాట వినాలి అంటూ సాగే



మొదటి గీతాన్ని నిర్మాతలు ఆవిష్కరించారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే మాట వినాలి లిరికల్ వీడియోతో హరి హర వీర మల్లు సంగీత ప్రయాణం మొదలైంది. వినాలి, వీరమల్లు మాట చెప్పే వినాలి అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్‌లతో మాట వినాలి గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం మరియు వాటి నుండి వచ్చే జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం రూపొందింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత, ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన మాట వినాలి పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. అడవిలో మంట చుట్టూ వీరమల్లు అనుచరుల బృందం గుమి గూడినట్లుగా లిరికల్ వీడియోలో చూపించారు. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్సులు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది. ఇక పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హృదయపూర్వకంగా ఆలపించి ఈ పాటకు మరింత అందాన్ని జోడించారు. తనదైన గాత్రంతో మొదటి నుండి చివరి వరకు శ్రోతలను కట్టిపడేసేలా చేశారు. హరి హర వీరమల్లు చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో మాట వినాలి, తమిళంలో కెక్కనుం గురువే, మలయాళంలో కేల్క్కనం గురువే, కన్నడలో మాతు కేలయ్యా, హిందీలో బాత్ నిరాలిగా విడుదల చేశారు. కీరవాణియొక్క అద్భుతమైన స్వరకల్పనకు తెలుగులో పెంచల్ దాస్, తమిళంలో పి.ఎ. విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో ఆజాద్ వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు. హరి హర వీరమల్లుచిత్రం 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో పీరియడ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, నిధి అగర్వాల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అణగారిన వర్గాల కోసంఅన్యాయంపై పోరాడే యోధుడు కథగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్ల మూడి దర్శకత్వం వహిస్తున్నారు.

దర్శకుడిగా ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్‌ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేటికల్ రిలీజ్ చేస్తున్నారు. కాగా ఈ చిత్రం యూనిట్ బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో సుకుమార్ మాట్లాడుతూ, సుకృతికి చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాలా ఇష్టం. తనకు నటన మీద పెద్దగా ఆసక్తి లేదు. కానీ దర్శకురాలు పద్మ, నిర్మాతల్లో ఒకరైన సింధు యాక్టింగ్‌కు ఒప్పించారు. ఈ ఇద్దరికి సినిమా విషయంలో ఎంతో పెద్ద జర్నీ. సుకృతి నటిస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నాకు నమ్మకం లేదు. కానీ దర్శకురాలు పద్మని అడిగితే మాత్రం బాగా నటిస్తుంది అని చెప్పింది. మొహమాటానికి సినిమా చేయకు అని చెప్పాను. కానీ గుర్తుచేస్తుంది. ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలతో కలిసి చూడాలి. అందరి హృదయాలను హత్తుకునే సినిమా ఇది. ఈ సినిమాను కూడా పాన్ ఇండియా లెవల్‌లో రిచ్ అవుతుంది అనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, ఈ సినిమాను ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టకుండా చూశాను. ఈసినిమా నాకెంతో బాగా నచ్చింది. సుకృతి పర్‌ఫార్మెన్స్ ఎక్స్‌ట్రార్డనరీగా ఉంది. తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుంది అన్నారు. సమర్పకురాలు తబితా సుకుమార్ మాట్లాడుతూ, సుకృతి ఇంత బాగా నటిస్తుందని నాకు తెలియదు. తాను మంచి సింగర్ అని తెలుసు కానీ నటిస్తుందని అనుకోలేదు. ఈ సినిమాను ఫెస్టివల్స్‌కు వెళితే చాలు అనుకున్నాను. అవార్డులు వచ్చిన తరువాత అందరూ అప్రిషియేట్ చేస్తుండటం చూసి

# జీవితంలో జ్ఞాపకంలా 'గాంధీ తాత చెట్టు'

సుకృతి యాక్టింగ్ చూసిన తరువాత షాక్ అయ్యాను. అంత బాగా నటించింది. నా కూతురు ఈ సినిమాలో బాగా చేసింది అని చెప్పడానికి నేను ఏ మాత్రం సందేహించను. ఈ సినిమాను పద్మ, సింధులు ఎంతో కష్టపడి పట్టుదలతో పూర్తిచేశారు. కథ బాగా చెప్పగలిగితే సినిమా బాగా తీయగలరు. దర్శకురాలు కథ బాగా చెప్పింది అదే విధంగా ఈ సినిమా అంతే సూపర్‌గా తెరకెక్కించింది. ఈ సినిమా సుకృతి లైఫ్‌లో ఒక మంచి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. సినిమాలో అందరూ బాగా నటించారు. నవీన్, రవి ఈ సినిమాను నిర్మించడం, విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మూడు గంటలు మనుషులను కూర్చొబెట్టి ఎంటర్‌టైన్ చేయగలిగితే ఆ మూడు గంటలు క్రైమ్ తగ్గిపోతుందని భావిస్తాను. ఎంటర్‌టైన్‌మెంట్ మేసేజ్‌లా ఫీలవుతున్నాను. సినిమా అంటే బిజినెస్.. ఇన్వెస్ట్ చేసిన ఏదైనా బిజినెస్.. సినిమా కూడా అంతే.. ప్రేక్షకులను ఆనందింపజేయడమే నా దృష్టిలో సందేశమే. అయితే ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మేసేజ్ ఇచ్చే సినిమా చేయడం అదృష్టం. గాంధీ తాత చెట్టులో ఈ రెండూ ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ, సినిమా చూసిన తరువాత ఇంటెన్సిటీ సినిమాల్లో అందరి నటన చూసి ఇది డబ్బులు తెచ్చే సినిమా అనిపించింది. ముఖ్యంగా సుకృతి నటన చాలా బాగా చేసింది. పెద్ద ఆర్టిస్ట్‌లా, అనుభవం ఉన్న ఆర్టిస్ట్‌లా సుకృతి చేసింది. అందరికి చిన్నారి చేతన, లిటిల్ సోల్జర్స్ సినిమాలను తొలిరోజు సుకృతి నటన చూసి ఎంతో ఆనందంగా ఫీలయ్యాను. సినిమాలో మిగతా నటీనటులు కూడా బాగా చేశారు. ఇప్పటి వరకు ఈ సినిమాను ఎన్నో సార్లు చూశాను. సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్, రవి సపోర్ట్‌తో విడుదల చేస్తున్నాం. సుకృతిలో నటనను పద్మ వెలికి తీసింది.



# 'ఏస్' గ్లింప్స్ విడుదల

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి లీడ్ రోల్ నటిస్తున్న 'ఏస్' స్పెషల్ గ్లింప్స్ విడుదలైంది. ఆరుముగకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, యోగిబాబు, బి.ఎస్. అవినాష్, దివ్యపిళ్లై, బబ్లు, రాజ్ కుమార్ కీలకపాత్రల్లో నటించారు. కరణ్ భగత్ రౌత్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ పవర్ ఫుల్ మ్యూజిక్‌తో 'ఏస్' గ్రేట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీఇచ్చింది. ఎడిటింగ్‌ను ఫెన్నీ ఆలివర్, ఆర్ట్ డైరెక్టర్ ఎ.కె.ముత్తు నిర్వహిస్తున్నారు. 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఆరుముగ కుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్ టీజర్ విడుదలైన వెంటనే సంచలనం సృష్టించింది. మిలియన్ల వ్యూస్ సంపాదించి రికార్డులు సృష్టించింది. ఇప్పుడు, విజయ్ సేతుపతి పుట్టిన రోజు సందర్భంగా, టీం ఈ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఇది అభిమానులలో మరింత ఉత్సాహాన్ని పెంచుతోంది. ఈ గ్లింప్స్‌లో విజయ్ సేతుపతి బోల్డ్ కన్నన్‌గా సాంప్రదాయ తమిళ దుస్తులు ధరించి, మలేషియాలోని విమానాశ్రయంలో డైనమిక్‌గా నడుస్తూ, హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో పాల్గొంటూ, ఫెస్టివల్‌లో డ్యాన్స్ చేస్తూ కనిపించడం అలరించింది. ఈ విజువల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్‌తో కూడిన సినిమాను సూచిస్తాయి, అభిమానులు విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్ సేతుపతి బోల్డ్ కన్నన్ పాత్రను పోషించడం ఆసక్తిని రేకెత్తించింది. తన విలక్షణమైన నటనా ప్రతిభకు పేరుగాంచిన విజయ్ సేతుపతి భారతీయ ప్రేక్షకుల హృదయాలను దోచుకోవడమే కాకుండా చైనాలో కూడా అంతకు మించి భారీ అభిమానులను సంపాదించుకున్నారు.



# అన్నపూర్ణ స్టూడియోస్‌కు 50యేళ్లు

రోజ్జే లేని రోజుల్లో నాన్న ఇక్కడికివచ్చి ఇంతపెద్ద అన్నపూర్ణ స్టూడియోస్ ఎలా స్థాపించారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు. అన్నపూర్ణ స్టూడియోస్ ఎంతో మంది టెక్నీషియన్స్, కొత్త ఆర్టిస్ట్‌లు, కొత్త డైరెక్టర్స్‌కు ఉపాధి కల్పించింది. ఎంతో మందికి ఏయన్నార్ స్ఫూర్తి అన్నారు కింగ్ అక్కినేని నాగార్జున. అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేసి 50 ఏళ్లు అయిన సందర్భంగా కింగ్ అక్కినేని నాగార్జున ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ ప్రత్యేక వీడియోలో కింగ్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, అన్నపూర్ణ స్టూడియోస్‌కి 50వ ఏడు మొదలైయింది. నాన్న ప్రతి సక్సెస్ ఫుల్ మ్యాన్ వెనుక ఒక విమెన్ ఉంటుందని నమ్మేవారు. ఆయన సక్సెస్ వెనుక మా అమ్మ వున్నారని ఆయన బిలీఫ్. అందుకే ఈ స్టూడియోకి అన్నపూర్ణ స్టూడియోస్ అని పేరు పెట్టారు. అన్నపూర్ణ స్టూడియోస్‌కి వచ్చినప్పుడల్లా అమ్మ నాన్న ఇక్కడే వున్నారని పిస్తుంది. ఇక్కడ ప్రతి ప్లేస్ వారి ఫేవరేట్ ప్లేస్. అన్నపూర్ణ స్టాఫ్ మేము ఫ్యామిలీగా భావిస్తాం. ఇవాళ స్టూడియో కళకళలాడుతుందంటే అది అన్నపూర్ణ ఫ్యామిలీ మూలంగానే. వాళ్ళు అన్నపూర్ణ వారియర్స్. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు. 50 యేళ్ల క్రితం సంక్రాంతి పండక్కి అన్నపూర్ణ స్టూడియోస్ ఓపెన్ అయ్యింది. ఆ తర్వాత



ప్రతి సంక్రాంతికి అమ్మ నాన్న అన్నపూర్ణ ఫ్యామిలీతో కలసి బ్రేక్ ఫాస్ట్ చేసేవారు. ఆ ట్రెడిషన్ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది. లైఫ్‌లో నాకు, మా పిల్లలకు, నాన్న పెద్ద ఇన్స్పిరేషన్. మా ఫ్యామిలీ ఒక్కరికే కాదు బయట చాలా మందిని కలసి నప్పుడు నాన్న గురించి ఎంతో పాజిటివ్‌గా మాట్లాడతారు. ఆయన లైఫ్ పెద్ద ఇన్స్పిరేషన్ అంటూ వుంటారు. ఏయన్నార్ లివ్స్ ఆన్. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు నాగార్జున.

# 'సంక్రాంతికి వస్తున్నాం' సూపర్ డూపర్ హిట్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం అందరినీ అద్భుతంగా అల రించి, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజ యాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సంద ర్భంగా చిత్ర యూనిట్ పొంగల్ బ్లాక్ బస్టర్ జాతర సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా నిర్వహించారు. పొంగల్ బ్లాక్‌బస్టర్ జాతర సెలబ్రేషన్స్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సంక్రాంతికి వస్తు న్నాం సక్సెస్ వన్ ఆఫ్ ది హ్యాపీయస్ట్ మూమెంట్ ఇన్ మై కెరియర్. కష్టపడి పని చేస్తే ఫలితం వస్తుందని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని ఈ విజయం మరోసారి రుజువుచేసింది. ఇది మా విజయమే కాదు ఇంత గొప్పగా సపోర్ట్, లవ్ చేసిన తెలుగు ఆడియన్స్, ఫ్యాన్స్ సక్సెస్. ప్రేక్షకులు ఈ విజయాన్ని కోరుకున్నారు. ఇది ప్రేక్షకుల విజయం అన్నారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, మేము ఊహించిన దాని కంటే సినిమాని ఎక్కువ స్థాయికి తీసుకెళ్ళిన ఆడియన్స్‌కి నా పాదాభివందనాలు. ఈ రోజు నాకు ఎనిమిది సక్సెస్‌లు అంటు న్నారు. ఆడియన్స్ సపోర్ట్ లేకపోతే నాకు ఏ విజయం వచ్చేది కాదు అన్నారు. నిర్మాత శిరీష్ మాట్లాడుతూ, ఇంత పెద్ద విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు థాంక్ యూ. ఎన్టీఆర్ ఆర్ట్స్ హరికి థాంక్స్ చెప్పాలి. ఆ రోజు ఆయన పటాస్ సినిమా చూపించకపోతే ఈ రోజు అనిల్‌తో జర్నీ వుండేది కాదు. ఈ సినిమా మా ప్రొబ్లమ్స్ అన్నీ తీరుస్తుందనే మాటలో చెప్పేవారు. ఆయన మాటనిజమైంది. థాంక్ యూ అనిల్. వెంకటేష్ నిర్మాతల హీరో అన్నారు.



# 'వాషింగ్టన్ సుందర్' ఫస్ట్ లుక్ పోస్టర్

ఎస్ ఎస్ మూవీ కార్పొరేషన్ పతాకంపై సత్య విను గొండ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న తాజా చిత్రం "వాషింగ్టన్ నెలలో రిలీజ్ చేయా లని కుంటున్నాం అన్నారు. సత్య వినుగొండ, అన్వితీ, తదితరులు నటిస్తున్న



సుందర్. అన్ని కార్య క్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను జాతి రత్నాలు దర్శకులు అను దీప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సత్య మాట్లాడుతూ, ఇదొక వెరైటీ యాక్షన్‌తో కూడిన ఫన్ ఎంటర్ టైనర్ మా చిత్ర పోస్టర్‌ను అనుదీప్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియ చేస్తున్నాం. మా సినిమాను అన్ని హంగులతో మార్చి

ఈ చిత్రానికి సంగీతం: నందన్ రాజ్ బొబ్బిలి, డి ఓ పి: మధు అంబిరెడ్డి, ఎడిటర్‌శ్రీ మెసగు, కొరియోగ్రఫీ: గణేష్ స్వామి, ఫైట్స్: యాక్షన్ మల్లి, నందు మాస్టర్, పి ఆర్ ఓ: బాసింశెట్టి వీరబాబు, కథ, స్క్రీన్ ప్లే దర్శకత్వం: సత్య వినుగొండ.

# 'గేమ్ ఛేంజర్' పైరసీ నిందితుడి అరెస్ట్

రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ ఛేంజర్ సినిమాను పైరసీ చేసి ప్రదర్శిస్తున్న ఏపీ లోకల్ టీవీ నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ పోలీసులకు థ్యాంక్స్ చెప్పారు ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్. ఈ విషయంలో పోలీసులు వెంటనే స్పందించడం సంతోషంగా ఉందని, మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేయాలని ఎస్ కేఎన్ కోరారు. గేమ్ ఛేంజర్ పైరసీ ఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే చిత్ర పరిశ్రమ నుంచి మొదటగా ఎస్ కేఎన్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. కొన్ని నెలలపాటు వేలాది మంది కష్టపడి రూపొందించిన సినిమాను ఇలా పైరసీ చేసి ప్రదర్శించడం హేయమైన చర్య అని,పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ మీద ఆధారపడిన ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ తీవ్రంగా నష్ట పోతారని ఎస్ కేఎన్ ట్వీట్ చేశారు. ప్రభుత్వాలు దీనిపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఎస్‌కేఎన్ సోషల్ మీడియా పోస్ట్‌కు నెటిజన్స్ స్పందించారు.



# 'పట్టుదల' ట్రైలర్ విడుదల

అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్, లైకాప్రొడక్షన్స్ కలయికలో మగిజ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'విడాముయర్చి'. 'పట్టుదల'గా విడుదల చేస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతోంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే 'పట్టుదల' సినిమా నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లే క్రమంలో మేకర్స్ 'పట్టుదల' సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే, అజిత్ స్టైలిష్‌గా సాల్ట్ అండ్ పేపర్ లుక్‌తో నెవర్ బిఫోర్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ట్రైలర్‌లో తన వాళ్ల కోసం అజిత్ విలన్స్‌తో



చేస్తున్న పోరాటాలు, అజిత్, చార్మింగ్ బ్యూటీ త్రిష మధ్య కుదిరిన క్యూట్ కెమిస్ట్రీతో పాటు అజర్ బైజాన్‌లో చిత్రీకరించిన యాక్షన్ సీక్వెన్స్‌లు అబ్బుర పరుస్తున్నాయి. మరో వైపు యాక్షన్ కింగ్ అర్జున్ ఓ వైపు జైలులో ఖైదీగా, మరోవైపు స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. రెజీనా కసాండ్ర సైతం ఇప్పటి వరకు చేయనటువంటి వైవిధ్యమైన పాత్రలో అలరిస్తుందని ట్రైలర్‌లో ఆమెను చూస్తుంటేనే అర్థమవుతుంది. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, నిఖిల్ నాయర్ తదితరులు ఇతరపాత్రల్లో మెప్పింవనున్నారు. ఓంప్రకాష్ విజువల్స్ సినిమా లుక్‌ను పూర్తిగా మార్చేయటమే కాదు, బిగ్ స్క్రీన్‌పై సినిమా చూడబోతున్న ప్రేక్షకులకు పట్టుదల సినిమా ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ నిస్తుందని పించేలా ఉంది. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన తనదైన శైలిలో మరో సూపర్ ట్యూన్‌తో, బీజీఎంతో ఆకట్టుకున్నారు. ఇప్పటి వరకు పట్టుదల సినిమాపై ఉన్న అంచనాలు ఈ ట్రైలర్‌తో పీక్స్‌కి చేరుకున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా, ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అను వర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్ కుమార్, గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్).

పూజా హెగ్డే న్యూ లుక్



# మనల్ని మనం నమ్ముకుంటే విజయం



భర్త వ్యాపారంలో నష్టాలొచ్చి కుటుంబం రోడ్డున పడింది. ఏడాది పాప, కడుపులో మరో బిడ్డతో దిక్కుతోచని స్థితి ఆమెది. కానీ, చిన్నప్పుడు నేర్చుకున్న కుట్టు నైపుణ్యాలతోనే కుటుంబాన్ని నిలబెట్టుకుంది. రూ.5వేల అప్పుతో బొటిక్ ప్రారంభించిన ఆమె... ప్రస్తుతం దుస్తులను విదేశాలకూ ఎగుమతి చేసే స్థాయికి చేరింది. ఆమె పెద్దపల్లి జిల్లా హనుమంతుని పేటకు చెందిన **పోలు సంధ్య.** ఆ ప్రయాణాన్ని మనం తెలుసుకుందాం. బాగా చదువుకోవాలి, ఉద్యోగం చేయాలనేది నా కల. అమ్మానాన్నలు టైలరింగ్ చేసేవారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఇంటర్‌తో నా చదువు మాన్పించి పెళ్లి చేశారు. ఆయనకు వ్యాపారంలో ఊహించని విధంగా పెద్దఎత్తున నష్టం వచ్చింది. అప్పటికే మాకు ఏడాది పాప మళ్లీ గర్భిణిని, ఇలాంటి పరిస్థితుల్లోనే ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయారు. వారంలో ఒకసారి వచ్చి చూసి పోయేవారు. కుటుంబ పోషణ భారమయ్యింది. నాలో నేను చాలా మథనపడే దాన్ని. ఓ చిన్న దుకాణం లో దుస్తులకు చేతి పనులు చేసేందుకు చేరా. రోజంతా పని చేస్తే రూ.100 ఇచ్చేవారు. అలా చేస్తుండగానే బాబు పుట్టాడు. ఆదాయం సరిపోదని రాత్రుళ్లు పూలజడలు కుట్టేదాన్ని, ఉదయానికల్లా అందిస్తే రూ.150 ఇచ్చేవారు. అలా కొన్నాళ్లు కష్టపడి కొంత నగదు దాచా. దానికి అదనంగా మరో రూ.5వేలు అప్పు తీసుకుని కుట్టుమెషీన్ కొనుక్కున్నా. క్రమంగా దుస్తులు కుట్టడం ప్రారంభించా. ఒక్కరోజులో 10 డ్రెస్‌లు కుట్టి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. చెప్పిన సమయానికి కుట్టి ఇస్తుండడంతో ఆదరణ పెరిగింది.

**విదేశాలకు పంపిస్తూ...** పిల్లలను చూసుకుంటూనే అన్నీ చేసేదాన్ని. ఈ 'నీ వల్ల కాదు... వదిలెయ్' అంటూ నిరుత్సాహపరిచినవారూ ఉన్నారు. కానీ నన్ను నేను నమ్మాను మా ఊరిలో మొదటగా కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్ చేసే షాపు ప్రారంభించా. మగ్గం వర్కులూ చేసేదాన్ని, ఆర్డర్లు ఎక్కువ వస్తుండడంతో మరికొంతమందికి కుట్టులో శిక్షణ ఇచ్చా. ప్రస్తుతం 150 మందికి ఉపాధి కల్పిస్తున్నా. ఇన్‌స్టా వేదికగానూ వ్యాపారాన్ని విస్తృతం చేశా. కర్ణాటక, అమెరికా, లండన్‌లకూ ఎగుమతి చేస్తున్నాను. పేద విద్యార్థులు, ఒంటరి మహిళలకు ఉచితంగా కుట్టులో శిక్షణ ఇస్తున్నా ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సరే... మనల్ని మనం నమ్మి ముందడుకు వేస్తే విజయం తప్పక వరిస్తుందని నమ్ముతా. □

# మెనోపాజ్ సమస్యకు టాబ్లెట్ !



**మెనోపాజ్... వైద్యశాస్త్రంలో చాలా నిరక్ష్యాన్లికి గురైన అంశం. ఈ దశలో అనేక సమస్యలు వస్తున్నాయి. ఇతర వైద్యశాస్త్రాలు పరిష్కరించని ఈ సమస్యలను ఆయుర్వేదం ద్వారా తగ్గించ దానికి నిరూపిస్తున్నారు డాక్టర్ వందనా సింగ్. ఆ పరిశోధన వివరాలు ఆమె మాటల్లోనే...మాది వారణాసి. అక్కడే బీఏఎమ్ఎస్ఎస్. కేరళలోని ఎర్నాకుళం ప్రభుత్వ కాలేజీ నుంచి ఆయుర్వేదంలో ఎండీ పూర్తిచేశా. మన పురాతన శాస్త్రాలపైన, సాహిత్యంపైన నమ్మకమే నన్ను ఇటువైపు నడిపింది.**

ప్రాక్టీసు చేస్తూనే... ఓ కాలేజీలో బోధించేదాన్ని. వేదాల్లో, సంస్కృత గ్రంథాల్లో పేర్కొన్న ఆయుర్వేద అంశాలను పరిశీలించేదాన్ని. నా దగ్గరకు మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు వివిధ సమస్యలతో వచ్చేవారు. వారికి ఆయుర్వేద ఔషధమైన ఓ రకం గడ్డి నుంచి తీసిన రసాన్ని మూలికలతో కలిపి ఇచ్చేదాన్ని. బాగా పనిచేస్తోందంటూ, మళ్లీ మళ్లీ ఆ రసం కావాలనేవాళ్లు. అప్పుడే లోతుగా పరిశోధన చేయాలనుకున్నా. మెనో పాజ్ సమస్యలకు అల్లోలలో హార్మోనల్ రిప్లెస్మెంట్ థెరపీ (హెచ్ఆర్టీ)ని సూచిస్తారు: ఇవి ఎక్కువ కాలం తీసుకుంటే కాలేయ సమస్యలు, రక్తస్రావం, గుండె జబ్బులు, పక్షవాతం వంటివి వైపు చూపే ముప్పు ఉంది. ఈ సమస్యల్ని ఆయుర్వేదంలో నాన్ హార్మోనల్ థెరపీ (ఎన్‌హెచ్‌ఐటీ)తో పరిష్కరించాలనుకున్నా. రుగ్వేదం, అధర్వణ వేదంతో పాటు చరక, సుశ్రుత సంహితల్లోనూ ఈ గడ్డి ప్రస్తావన ఉంది. కాకపోతే ఇతర వ్యాధులకు మందులను సూచిస్తోంది. పారాసిటమాల్ మాదిరిగా దీనికి ప్రసిద్ధ తేవాలనుకున్నా. అందుకు అనుమతి పొందా లంటే వైద్య సంస్థల దగ్గర శాస్త్రీయంగా నిరూపితం కావాలి. ఆ ప్రయత్నంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్కు నా పరిశోధనాంశాన్ని దరఖాస్తు చేసుకోగా అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లో పరిశోధనలు ప్రారంభమయ్యాయి. ఇక్కడ కాలఫార్మా జిస్ట్, సీనియర్ సైంటిస్ట్ డా.దినేష్కుమార్ సహకారంతో పేటెంట్ ఉండే ఫార్ములేషన్ కోసం అయిదేళ్లుగా ప్రయోగాలు చేస్తున్నా. ఈ పరిశోధనలకు అనుమతి నెలకు రూ.50వేలు అందుతోంది. నిజానికి ఆదివరకే నాకు రూ. లక్ష వరకూ వచ్చేది. అయినా దీనివల్లమహిళలకు కలిగే మేలుని దృష్టిలో పెట్టుకుని ముందడుగు వేశా.

**ఎన్ఐఎన్‌కూ మొదటి పేటెంట్ :** కోల్‌కతాలోని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా నుంచి ఈ గడ్డి మొక్కకు శాస్త్రీయ గుర్తింపును తీసుకున్నా. నైపర్(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ అండ్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్), మొహాలీలో ప్రొటోటైప్ టాబ్లెట్‌ని తయారుచేశా. దీంతో మెనోపాజ్ దశలో కనిపించే ఆస్టియోపొరోసిస్, ఫ్యాటీ లివర్, మెటబాలిక్ సింద్రోమ్... మొదలైనవాటికి పరిష్కారం దొరికినట్టు నిరూపించాం. ఈ మందులో క్యాన్సర్ కారకాలు లేవు. ముడిసరుకుగా ఉపయోగించే గడ్డి భారత్‌లోని అన్నిచోట్లా ఏడాది పొడుగునా లభిస్తుంది. కాబట్టి తక్కువ ధరకే అందించవచ్చు. క్లినికల్ ప్రయోగాలతోపాటు వివిధ దశల్లో నాణ్యతా ప్రమాణాలు, నియంత్రణ సంస్థల అనుమతులతో నియంత్రణ ఫార్ములేషన్ సిద్ధం చేశాం. దీనితో ఈ మందుకు పేటెంట్ కూడా సాధించా, ఎన్ఐఎన్ చరిత్రలో ఇది మొదటి పేటెంట్, యూరోపియన్ సొసైటీ ఆఫ్ గైనకాలజీకి అందించే 'అలైస్ అండ్ ఆల్బర్ట్ నెటర్ ప్రైజ్‌కు నా పరిశోధన షార్ట్‌లిస్ట్ అయింది. ఎయిమ్స్ ఢిల్లీలో జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులో నా పరిశోధనా పత్రానికి ప్రత్యేక ప్రశంసలు వచ్చాయి.

ఈ సూచన టీఆర్ఎల్ 7 దశను దాటి పేజ్3 ఆమోదం పొందింది. తయారీ సంస్థలు: ఆసక్తి చూపితే త్వరలో దీన్ని మార్కెట్లోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం. ప్రపంచ వ్యాప్తంగా 2000 నాటికి 120కోట్ల మంది మెనోపాజ్ దశలో ఉంటారు. కాబట్టి దీని అవసరం ఎంతైనా ఉంది. మన వేదాల్లో చాలా ఆరోగ్య సమస్యలకు అద్భుత పరిష్కారాలున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయ్యాక అల్లోపతి, ఇతర వైద్య విభాగాల పరిష్కారం చూపలని మరో అంశంపైన దృష్టిపెడతా. □

# పట్టుకు కొత్త లుక్కు !

ఫ్యాషన్ ఫ్యాషన్

సంప్రదాయ వేడుకలేవైనా పట్టు లంగా, ఓణీలు, చీరల్లో కుందనపు బొమ్మల్లా మెరిసిపోయే అమ్మాయిలదే హవా. ఎంత మోడరన్ అమ్మాయికైనా పట్టు తెచ్చే వన్నే వేరు మరి! అలాగని పాత పద్ధతుల్లోనే ఎందుకు కొనసాగాలి? కొత్తదనం అద్దేద్దామంటోంది యువతరం. అందుకే ఆధునిక హంగులను అద్దేస్తోందిలా. పరికిణీలు పట్టువే! వాటికి పెప్లమ్, రఫెల్ జాకెట్లు, లాంగ్ స్లీవ్ టాపులను జోడిస్తున్నారు.లేదంటారా కాంట్రాస్ట్ బ్లౌవుజు.. నెట్, జార్జెట్ ఓణీలను జత చేసి స్టైల్ లుక్ తెచ్చేస్తున్నారు. అయితే ఇందుకు వారి ఎంపిక పట్టు చీరలే. కంచి, నారాయణ పేట, ఆరణి, బనారస్..నచ్చిన పట్టు చీరను ఎంచుకొని, ఆ చీర మొత్తాన్నీ పరికిణీ చేసేస్తున్నారు. మెచ్చిన విధంగా చిన్న, పెద్ద కుచ్చిళ్లతో డిజైన్ చేయించు కుంటున్నారు.











# అవాంఛిత రోమాలా?



'చపాతీ పిండితో... అవాంఛిత రోమాలు మాయం'... ఈమధ్య ఇన్‌ఫ్లుయెన్సర్లు అందరూ చెబుతున్న చిట్కా ఇది. ఇంట్లోనే చేసుకునే సులువైన చిట్కా కదా... అందరూ పాటిస్తున్నారు. దీంతో ఇది కాస్తా వైరలైంది. నాలుగు చెంచాల గోధుమపిండికి పావుచెంచా పసుపు, స్పూను వెన్న లేదా నెయ్యి, తగినన్ని పాలను కలిపి ముద్దలా చేసుకోవాలి. శుభ్రం చేసుకున్న ముఖానికి ఈ ముద్దతో మృదువుగా రుద్దుతూ వెళితే చాలు. గోధుమపిండి, పసుపు స్క్రాబ్ల పనిచేస్తూనే.. అవాంఛితరోమాలను తొలగిస్తాయి. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మానికి ఆరోగ్యాన్నిస్తూనే యాక్నేని తగ్గిస్తాయి. పాలల్లోని లాక్టిక్ యాసిడ్, వెన్న/ నెయ్యి పోషణనివ్వడంతోపాటు తేమనూ అంది స్తాయి. ఎన్ని లాభాలో కదా! ఇంకేం ప్రయత్నించేద్దాం అనుకుంటున్నారేమో! కొన్నింటిని గమనించుకోవాలి. నిపుణులు అంటున్నారు. గోధుమపిండి సహజ స్క్రాబ్ల పనిచేస్తుందన్న మాట వాస్తవమే కానీ... సున్నిత చర్మతత్వం ఉన్నవారు దీన్ని తరచూ వాడితే సమస్యలనూ తెచ్చిపెడుతుంది. పసుపులోని ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ పోరాడతాయి. అయితే కొందరికి ఇది పడదు. దురద, అలర్జీలకు కారణమవుతుంది. తేమనందించే వెన్న, నెయ్యి.... యాక్నే ఉండేవారికి అవి మరింత పెరిగేలా చేస్తాయి. కాబట్టి, వీటిని గమనించుకోండి. తరవాతే ప్రయత్నించండి. □

# ప్రైమరీ కాంప్లెక్స్

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది **పిల్లల్లో** కన్పించే దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్. ఇది మైకో బ్యాకీరియం వల్ల వచ్చే క్షయవ్యాధి అని చెప్పవచ్చు. దీన్ని చైల్డ్‌హుడ్ టి.బి. లేదా డిస్‌పర్న్ టిబి ఇన్ఫెక్షన్ అని అంటారు. ఇది గాలి ద్వారా తుమ్మినపుడు, దగ్గినపుడు వెలువడే తుంపర్ల ద్వారా వ్యాపిస్తుంది. ప్రైమరీ టి.బి. : టి.బి. బాసిల్లె శరీరంలో ప్రవేశించిన తర్వాత సబ్ ఫ్లూరల్‌గా లంగ్ టిస్యూలో ఛేంజ్స్ ఏర్పడి త్వరగా కొన్ని గంటల్లో ఇది రీజనల్ లింఫ్‌నోడ్స్ అయిన పల్మోనరీ లింఫ్ గ్రంథుల్లోకి పోయి సెటిల్ అవుతాయి. సబ్ ఫ్లూరల్ ఏరియాలో శ్వాస నాళాల చివరి భాగంలో మధ్య లోబ్‌లో ఎక్కువ బాసిల్లె రోజు నోడుల్ ఏర్పడతాయి. 12వ రోజుకి కొన్ని నోడుల్స్ ఏర్పడతాయి. 3-6 వారాల తర్వాత ట్యూబర్‌క్యులిన్ సెన్సివిటీ ఏర్పడి నోడ్యుల్ మధ్య భాగంలో కేషియస్ నెక్రోసిస్ ఏర్పడుతుంది. ఇది గ్యాన్యులోమాటస్ ఇన్‌ఫ్లమేషన్ యొక్క చిన్న ప్రాంతం అని చెప్పవచ్చు. దీనివల్ల లోబార్ న్యూమోనియా వ్యాధి లక్షణాలేర్పడతాయి. చిన్న ట్యూబర్‌క్యులస్ నోడ్యుల్‌నసపవ లంఫాటిక్స్‌లో ఏర్పడతాయి. దీన్ని ప్రైమరీ ఫోకస్, పారెన్‌కైమల్ డిసీజ్, లింఫ్‌నోడ్ డిసీజ్ అని అంటారు. ప్రైమరీ ఫోకస్, ట్యూబర్‌క్యులస్ లింఫా ఆజైటిస్, రీజనల్ లింఫా డినైటిస్ మూడింటిని కలిపి ప్రైమరీ కాంప్లెక్స్ అంటారు. 95% ప్రైమరీ కాంప్లెక్స్ లంగ్స్‌లో ఏర్పడితే మిగిలిన 5% ఫారింక్స్, స్కిన్, బవల్‌లో వస్తుంది. దీన్ని మొదట ఆస్ట్రియన్ పాథాల జిస్ట్ ఘాన్ అనే శాస్త్రవేత్త కనుగొవడంతో దీన్ని ఘాన్ ఫోకస్ అంటారు. ఇది 1 సెం.మి డయా మీటరుండి లంగ్స్‌లోని లోబ్‌లో నైనా ఉంటుంది. ముఖ్యంగా ఫ్లూరా క్రింది భాగంలో ఎక్కువ.



హైలర్, ఇంట్రాపల్మోనరీ లింఫ్ నోడ్స్, నరటాకియో బ్రాంభియల్ లింఫ్‌నోడ్స్ ప్రభావితం అవుతాయి. ఇవి ఉబ్బి ఒక దానితో ఒకటి కలిసిపోయి ఒక చినన చైయిన్ లాగా అతుక్కొని ఉంటుంది. దీన్ని మాటింగ్ అని అంటారు. ఇది చిన్న పిల్లల్లో 5 సంవత్సరాలలోపు పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది 5 దశలుగా వ్యాపిస్తుంది.

✦ లోకల్‌గా ఒక భాగానికే పరిమితమవ్వడం కేషియస్ నెక్రోసిస్ వల్ల ఆ భాగం మెత్తబడి నీళ్లగా మారి కేవటీ ఏర్పడుతుంది.

✦ ఈ కేవటీ భాగం పగిలి ప్రక్కనున్న బ్రాంకస్‌లోకి పోయి ట్యూబర్‌క్యులస్ నరబాం కోమ్యామోనియ ? ఏర్పడుతుంది. ఇది బాసిల్లెలో నిండి అకూట్ ట్యూబర్ క్యులస్ న్యూమోనియా ఆ సెగ్మెంట్‌లో ఏర్పడుతుంది. ఇది చీముపడి కేవటీగా మారుతుంది.

✦ ఉబ్బిన లింఫ్ గ్రంథులు బ్రాంకస్‌పై వత్తిడి పెరగడం వల్ల లేదా కేషియస్ సెగ్మెంట్ కొలాప్స్ ఏర్పడుతుంది.

✦ ఇది రక్తం ద్వారా వ్యాపిస్తుంది. ప్రైమరీ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు ఇది జరుగుతుంది. దీని వల్ల మిలియరీ ట్యూబర్ క్యులస్ స్ప్లీన్, లివర్ బ్రెయిన్ కిడ్నీలో ఎఫెక్ట్ అవుతుంది. దీన్ని ఆక్టివేషన్ క్షయ, సెకండరీ టిబి అడల్ టిబి ఘాన్స్ కాంప్లెక్స్ ఫైబ్రోసిస్, మరియు కాల్సిఫికేషన్‌కు గురైన పుడు జర్మన్ పల్మో నాలజిస్ట్ కార్ల్ ఎర్నెస్ట్ రానఆయంకే గౌరవార్థం రాంకే కాంప్లెక్స్ అంటారు. దీన్నే ప్రైమరీ టిబి అని కూడా అంటారు. □

# విశ్వమంతా వ్యాపించి..

ఆధ్యాత్మికం

వామనస్వామి, బలి చక్రవర్తిల కలయిక మహత్తరమైంది. ఆ దేవ దేవుడు అప్పుడు నరసింహుడి రూపం దాలిస్తే.. ఇప్పుడు వామనుడిలా అవతరించాడు. మహాదాత, గొప్ప బలశాలి అయిన బలి.. తన వద్దకు వచ్చిన వామనుడిని సగౌరవంగా స్వాగతించి, సత్కరించాడు. 'బ్రాహ్మణోత్తమా! ఏం కావాలో కోరుకో' అన్నాడు. వామనమూర్తి మూడడుగుల నేల ఇస్తే చాలంటే. అంగీకరించాడు బలి. 'నీ వినాశనం కోసమే విష్ణుమూర్తి మారువేషంలో వచ్చాడు. ఇచ్చిన మాటను వెనక్కి తీసుకో!' అని గురువు శుక్రాచార్యుడు హెచ్చరించినా మాట తప్పలేదు బలి. అప్పుడు స్వామి ఒక అడుగుతో భూమండలాన్ని, రెండో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించాడు. మూడో అడుగును ఆ దానశీలి. శిరసు పైనే మోపి, అధఃపాతాళానికి తొక్క టానికి సిద్ధమయ్యాడు. 'వామన జయంతి'ని కేరళవాసులు 'ఓనమ్'గా వేడుక చేసుకుంటారు. వామనమూర్తి బలిని శిక్షించే ప్రదేశానికి చక్రవర్తి ధర్మపత్ని వింధ్యావలి, ప్రహ్లాదుడు, బ్రహ్మ దేవుడు, విచ్చేశారు. బలి తన మనవడే అయినా.. అతడి అహం కారాన్ని అణచివేసిన విష్ణులీలకు ప్రహ్లాదుడు ఆనందించాడు. బలి అర్ధాంగి వింధ్యావలి మాత్రం 'స్వామీ! తాను మాట ఇవ్వకుండా కట్టుబడి, ఎలాంటి సందేహం మూడు లోకాల్నీ ధారదత్తం చేశాడు కదా! మరి అలాంటి నా భర్తను ఎలా శిక్షించావు? ఇది ధర్మమా? అని ప్రశ్నించింది. బ్రహ్మదేవుడు కూడా స్వామీ! బలిచక్రవర్తి సంపదల తృణప్రాయంగా సమర్పించే గొప్పదాత. అటువంటి బలిని శిక్షించటం న్యాయమా? అని సందేహాన్ని వ్యక్తం చేశాడు. అప్పుడా పరంధాముడు ప్రసన్నవదనంతో ఎవరిపై నేను కరుణ చూపాలని అనుకుంటానో.. ముందుగా వారి సకల సంపదలను హరించేస్తాను. సంసార సంబంధమైన మైకంలో పడి ఎవరు లోకాన్నీ, నన్ను దిక్కిస్తారో అతడు అనేక జన్మలెత్తి అవస్థలు పడతాడు. ధనం, వయసు, రూపం, విద్య, బలం, ఐశ్వర్యం, కర్మల వల్ల వచ్చే గర్వాన్ని చుడండి, ఎలాంటి మాలిన్యం లేనివారిని రక్షిస్తాను. నన్ను నమ్ముకున్న ఎన్నడూ లోభం, అభిమానం, సంసారం, వైభవం అనే వాటి వలన చెడిపోరు అని స్పష్టం చేశారు. తాను బంధించినా బలిచక్రవర్తి కోపోద్వేగాలకు లోను కాకుండా నిశ్చలంగా నిలబడటాన్ని చూసి విష్ణుమూర్తి హర్షించాడు. ఆ దానవాగ్రజుని భవిష్యత్తులో దేవ లోకానికి అధిపతి అయిన దేవేంద్రుణ్ణి చేస్తానన్నాడు. బలిచక్రవర్తి దానవుడైన దేవదేవుడిపై అపార భక్తిని చూపినందుకు స్వామి కృపకు పాత్రుడయ్యాడు. అందుకే సప్తచిరంజీవుల్లో అశ్వత్థామ, వేద వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడితో పాటు బలి చక్రవర్తికి కూడా ఆ పరమాత్మ చోటు కల్పించాడు. □


# సర్వాంగాసనం..



**శరీరంలోని అనేక భాగాలకు ఉపయోగపడే ఆసనం.** ముందుగా యోగా మ్యాట్‌పైన విశ్రాంతిగా వెల్లకిలా పడుకోండి. రెండు చేతులని శరీరానికి ఇరుపక్కల ఉంచండి. సర్వాంగాసనం.. ఇప్పుడు నెమ్మదిగా రెండు కాళ్లను 90 డిగ్రీల కోణంలోకి వచ్చేవరకూ పైకి లేపండి. ఆపై రెండు చేతులి నడుము దగ్గర ఉంచి పైకి లేపిన శరీరానికి ఊతం ఇస్తూ నడుమును పైకి పైకి నెట్టండి. కాళ్లను నిటారుగా ఉంచి... శ్వాస తీసుకోండి. ఎలాంటి కుదుపులు లేకుండా 20 సెకన్లు అదే స్థితిలో ఉండండి. తర్వాత నెమ్మదిగా మోకాళ్లను వంచి, తుంటి ఇప్పటికే నేలపైన విశ్రాంతి తీసుకోండి. ఈ ఆసనం శరీరంలో దాదాపు అన్ని భాగాలపై ప్రభావం చూపి మేలు చేస్తుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తుంది. ఎదుగుదలకు మంచిది, కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతుంది, సెక్సువల్ సమస్యలను తగ్గిస్తుంది. బరువును అదుపులో ఉంచుతుంది. గుండె సర్జరీలు అయిన వారు, తల తిరుగుడు సమస్య ఉన్నవారు, డాక్టర్ సలహాతో చేయాలి. గర్భిణులు, స్పాండిలైటిస్ ఉన్నవాటి చేయరాదు. మెరుగైన ఫలితాల కోసం ఆసనం వేస్తూనే.. కొన్ని ఆహార నియమాలను పాటించాలి.. పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు ఎలా ఉన్నాయో చూడండి. ఉప్పు, పంచదార తగ్గించండి. నీళ్లు ఎక్కువగా తాగుతూ... ఆల్కహాల్, సిగరెట్లకు దూరంగా ఉండాలి. □

# కరకరలాడే ఖజ్రాలు

**గుజరాతీల** ఖాజ్రా గురించి విన్నారా! చాయ్ తాగుతూ రెండు ఖాఖ్రాలు తింటే ఆ కిక్కే వేరనిపిస్తుంది. ఇంతకీ క్రిస్పీగా, క్రంచీగా ఉంటే వీటినెలా చేస్తారో తెలుసా.. రెండు కప్పుల గోధుమపిండి, , పావు కప్పుల శనగపిండి ఉప్పు రుచికి సరిపడా, పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్ద ఒకటిన్నర చెంచా, నూనె మూడు టేబుల్‌స్పూన్లు, పావ్‌బాజీ మసాలా టేబుల్‌స్పూన్, మెంతి ఆకుల పొడి, కారం చెంచా చొప్పున, పసుపు.. జీలకర్ర పసుపు చెంచా చొప్పున తీసుకోవాలి. ఒక వెడల్పాటి పాత్రలో గోధుమపిండి, శనగపిండి, నూనె, తగినన్ని నీళ్లు, పావ్ భాజీ మసాలా, పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్ద, ఉప్పు, మెంతి ఆకుల పొడి, కారం, పసుపు, జీలకర్ర వేసి.. చపాతీపిండిలా మళ్లీ మళ్లీ కలపాలి. మెత్తగా అయ్యాక.. ఓ పావుగంట పక్కనుంచాలి. దీనితో పల్చటి రొట్టె చేసి.. దాని మీద టిఫిన్ బాక్స్ మూతతో అవసరమైతే గుండ్రంగా వస్తాయి. వాటిని పెనం మీద నూనె వేయకుండా శుభ్రమైన



వస్త్రంతో అవసరం అయితే చక్కగా కాలతాయి. కరకరలాడే ఖజ్రాలు రుచిలో వారెవా అనిపిస్తాయి. ఓసారి చేస్తోంది కదూ! □



ప్రతి నెల మూడవ శనివారం

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

గౌరవ ముఖ్యమంత్రి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపును
అందుకుందాం. ప్రతి నెల మూడవ శనివారాన్ని
'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' దినంగా పాటిద్దాం.

పరిశుభ్రం ఆరోగ్యం
ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు

**మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పనిచేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందాం.**





## 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యాలు

- ఇంటింటి నుంచి 100% చెత్త సేకరణ
- చెత్తను 100% తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడం
- ఘన వ్యర్థాలను 100% శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం
- తిరిగి ఉపయోగించగల వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం
- చెత్త కుప్పలు లేని సమాజం
- 100% వాడుక నీటి నిర్వహణ
- 100% ఓడిఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలు

**ప్రజలారా రండి! 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యాల సాధనలో ప్రభుత్వానికి సహకరించండి**

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.